ప్రభాత
# కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 30 అక్టోబర్ 2025

## నిత్యం ప్రజల మధ్యలో మంత్రి



రాయచోటి అక్టోబర్ 29 ప్రభాతవార్త

పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం బుధవారం ప్రజల సమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. మంత్రిని పలువురూ కలిసి తమ సమస్యలను వివరించగా, మంత్రివాటిని పరిష్కరించేందుకుహామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు నాయకులు దుశాలవ, పుష్పగుచ్ఛమ్మలతో మంత్రి ని ఘనంగా సన్మానించారు.

## భారీ వర్షానికి కూలిన శ్రీ బ్రహ్మంగారి ఇల్లు



బ్రహ్మంగారిమఠం అక్టోబర్ 29 ప్రభాతవార్త

భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞాన సృష్టికర్త జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు సజీవ సమాధినిష్ట వహించిన కూతవేటి దూరంలో స్వామివారు 420 సంవత్సరాల క్రితం సంసార జీవితాన్ని కొనసాగించిన ఇల్లు నేడు భారీ వర్షాలకు కుప్పకూలింది ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న ఇంటిలో ఒకపక్క భాగంలో తడిసి కుప్పకూలిన సంఘటన చోటుచేసుకుంది ఈ విషయం తెలుసుకున్న కలెక్టర్ చెరుకూరి శ్రీదర్ సందర్శించి మఠం యాజమాన్యం ముందస్తు జాగ్రత్తలు తీసుకొని వుంటే జరిగి ఉండేది కాదని, మరల నాలుగు, ఐదు నెలల లోపల కొత్తగా నిర్మాణం చేపట్టాలని దేవాదాయ శాఖ అధికారులు ఇంజనీర్ లకు తేజియజేసారు, ఆయన వెంట అర్ డి ఓ చంద్రమోహన్,దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్,తహసీల్దర్ కిరణ్, ఎం పి డి ఓ రామచంద్రా రెడ్డి,మఠం మేనేజర్ ఈశ్వరయ్య చారి ఘటనా స్థలానికి చేరుకొని కూలిన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మఠం అనుసంధానమైన శ్రీ స్వామివారి నివాస గృహము శిథిలా వ్యవస్థలో ఉన్నందున వారం రోజులకు కురుస్తున్న వర్షాల కారణంగా కొద్దిరోజులుగా నివాస గృహ దర్శనాన్ని నిలుపుదల చేయడం జరిగిందని అయితే అర్ధరాత్రి సమయంలో గోడ నాని కుప్పకూలిందని ఆ సమయంలో బ్రహ్మంగారి దీవెనలతో ఎటువంటి ప్రాణాపాయం జరగలేదని దీని పునరుద్దించుటకు కర్ణాటక బెంగళూరు వాస్తవ్యులు విశ్వబ్రాహ్మణ సంఘం వారు ముందుకు వచ్చారని దేవాదాయ శాఖ ఇంజనీర్ వారి ఉత్తర్వులు రాగానే ప్రారంభిస్తామని వారు తెలిపారు అంత వరకు స్వామీ వారి నివాహం దర్శనం నిలుపుదల చేస్తున్నట్లు వారు తెలిపారు అటు బ్రహ్మంగారి భక్తులు ఎంతో ప్రాచుర్యం కలిగిన బ్రహ్మంగారి నివాసం రక్షణ బాధ్యతను మఠం దేవస్థానం పర్యవేక్షించి భక్తుల మనోభావాలను కాపాడాలని వారు తెలిపారు.పూర్వపు మఠాధిపతి కుమారులు వెంకటాద్రి స్వామి, వీరం భట్లయ్య స్వామి, దత్తాత్రేయస్వామి, పి పి ఎన్ ప్రసాద్ టీడీపీ నాయకులు,కూలిన ఇంటిని పరిశీలించారు.



# జాతీయ రహదారి అభివృద్ధి పనుల పరిశీలన



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మండిపల్లి

రాయచోటి, అక్టోబర్ 29, ప్రభాతవార్త

రాయచోటి జాతీయ రహదారి రింగురోడ్డు అభివృద్ధి పనులను అధికారులతో కలిసి మంత్రి మండిపల్లి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోయే ఆరు నెలల్లో రింగ్ రోడ్ నాలుగు లైన్లు అభివృద్ధి మరియు ఫ్లైఓవర్ పనులు పూర్తి చేస్తామన్నారు. ఎక్కడ ఏ విధమైన ప్రమాదాలు జరగకుండా ఇక్కడ మదనపల్లి రోడ్లో ఫ్లైఓవర్ నిర్మాణం చేపడుతున్న సుమారు 7.5 కోట్ల రూపాయలతో ఈ ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతుంది ఇప్పుడు రాయచోట్లో కడప అలాగే గండి రోడ్డు అక్కడ నుంచి గాలివీడు రోడ్డు అక్కడి నుంచి మదనపల్లి రోడ్ నుంచి ఇప్పుడు పీలేరు రోడ్డు వరకు కూడా డబల్ లైన్ రోడ్డు నీటుగా కొత్తగా నిర్మాణం చేపడుతున్న ఈ వర్క్ అంతా వచ్చే ఆరు నెలల్లో పూర్తవుతుంది ఇప్పుడు ముఖ్యంగా ఇక్కడ చిన్న చిన్న సమస్యలు కూడా అధికారులు దృష్టికి తీసుకొని రావడం జరిగింది ఎవ్వరికీ ఏ విధమైన ఆటంకాలు లేకుండా 120 అడుగులు ఏదైతే ముందు గవర్నమెంట్ నిర్దేశించారు ఆ 120 అడుగులు రోడ్డును మాత్రమే తీసుకోవడం జరుగుతుంది దాంట్లో ఫ్లైఓవర్ వర్క్కు సంబంధించి చుట్టుపక్కల రెండు పక్కల కూడా ఇక్కడ ప్రయాణించే వాళ్లకు ఇక్కడ చుట్టుపక్కల ఉన్న ఇండ్లకు రేపు రాబోయే కాలంలో కాలనీ వాళ్లకు కూడా ఏ విధమైన సమస్యలు ఏమైనా అక్కడ కూడా డ్రైనేజీ అలాగే సర్వీస్ రోడ్ల నిర్మాణం కూడా చేపడతామని మీడియాకు తెలిపారు.. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారులు మరియు ఏపీఐఐసి డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు బోనమల ఖాదరవలి,సురేష్ రెడ్డి,కొండా రెడ్డి, జంగం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నుండి టిడిపిలోకి 180 కుటుంబాలు

రాయచోటి అక్టోబర్ 29 ప్రభాతవార్త



మంత్రి రాయచోటి క్యాంపు కార్యాలయం నందు బుధవారం మంత్రి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోనే లక్కిరెడ్డిపల్లి సంబేపల్లి మండలాలకు చెందిన పలువురు ఎంపీటీసీలు సర్పంచులు వైసీపీని వీడి టిడిపిలో చేరారు సంబేపల్లి మండలం గురిగింజ గ్రామానికి చెందిన వైసిపి సర్పంచ్ రఘునాథ్ రెడ్డి ఆయనతోపాటు 100 కుటుంబాలు దేవుపట్ల సొసైటీ బ్యాంక్ చైర్మన్ కోటిరెడ్డి 100 ఎకరాలరంగారెడ్డి ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లి మండలం దప్పేపల్లి గ్రామం వైసీపీ సర్పంచ్ కేశవప్ప మరియు పాలెం మాజీ ఎంపీటీసీ గంగయ్యలతో పాటు 80 కుటుంబాలు లక్కిరెడ్డిపల్లి మండలం టిడిపి నాయకులు మదన్మోహన్ ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు వైసీపీని వీడి టిడిపి పార్టీలో చేరిన వారందరికీ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల కాలంలోనే అభివృద్ధి సంక్షేమం చూసి వైసిపి నుండి టిడిపిలోకి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు. మండలాల నుంచి వైసీపీ నుండి టిడిపిలో చేరిన కొత్తవారిని ఆ మండల నాయకులు వారిని కలుపుకొని మండలాలను గ్రామాలను అభివృద్ధి చేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మోర్య రెడ్డి మండల టిడిపి నాయకులు సంబేపల్లి శివప్రసాద్ రెడ్డి నూరు ఎకరాల గోవర్ధన్ రెడ్డి సర్పంచ్ లక్ష్మీ నారాయణ కృష్ణమోహన్ రెడ్డి పెద్దారెడ్డి ఆనంద్ గంగయ్య పలు వురు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరువులను పరిశీలించిన కలెక్టర్

:డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ

:బద్వేలు, పోరుమామిళ్ల చెరువులను పరిశీలించిన కలెక్టర్ చెరుకూరి



బద్వేలు, అక్టోబర్29, ప్రభాతవార్త :

మొంథా తుఫాన్ కారణంగా చెరువులు జలకళతో నిండడంతో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ బద్వేలు, పోరుమామిళ్ల చెరువులను ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. వల్లెలవారిపల్లె వద్ద ఉన్న రాచ్చెరువును పరిశీలించగా రాచ్చెరువు నీరంతా పెద్ద చెరువులోకి వెళ్తుండడంతో అక్కడి నుంచి కలెక్టర్ పెద్ద చెరువును అధికారులతో కలిసి పరిశీలించారు. పై నుంచి వస్తున్న నీరు ఉధృతంగా వస్తుండడంతో పెద్ద చెరువు అలుగు పారే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాలను అప్రమత్తం చేయాలని స్థానిక అదికారులకు సూచనలు ఇచ్చారు. అక్కడినుంచి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. గత కొద్ది సంవత్సరాలుగా చెరువులకు నీరు రాకపోయినా ఈ మధ్య వచ్చిన వర్షానికి పెద్ద చెరువుకు నీరు రావడంతో రైతులు పంటలు సాగు చేసేందుకు అవకాశం ఉందన్నారు. అలాగే బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. చిన్న వర్షం వచ్చినా మున్సిపాలిటీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని తాత్కాలిక ఏర్పాట్లు ఎన్నిచేసినా యదావిధిగా వర్షాలకు డ్రైనేజీ నీరు రోడ్లుపై ప్రవహించి ఇబ్బంది మారుతుందని మున్సిపల్ కమిషనర్ నరసింహా రెడ్డితో పాటు పలువురు అదికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పరిశీలించిన కలెక్టర్ మున్సిపాలిటీలో డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేయాలని సూచించారు. ఇకపై డ్రైనేజీ వ్యవస్థ పూర్తిస్థాయిలో ఇబ్బంది లేకుండా ఉండాలంటే మాస్టర్ ప్లాన్ చేసి ప్రతిపాధనలు పంపితే తక్షణమే పనులు చేపట్టేలా చూస్తామని అధికారులను కోరారు. చెరువులను పరిశీలించిన అనంతరం కలెక్టర్ స్థానిక అధికారులకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. బద్వేలు, పోరుమామిళ్ల చెరువులను పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈయన వెంట ఆర్డీవో చంద్రమోహన్, కమిషనర్ నరసింహారెడ్డి, తహశీల్దార్లు ఉదయబాస ్కర్ రాజు, త్రిభువన్‌రెడ్డి, అర్బన్ సీఐ లింగప్ప, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిచెన్ విధానం అద్భుతం



కడప,అక్టోబర్ 29 : ప్రభాతవార్త

సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ నిర్వహణ అద్భుతంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం మరింత బాగుందని దేశానికే ఆదర్శవంతంగా ఉన్నాయని నీతీ ఆయోగ్ జాయింట్ సెక్రెటరీ మరియు వైఎస్ఆర్ కడప ఆకాంక్షిత జిల్లా ప్రాబరీ అధికారి సిద్దార్థ్ జైన్ సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా పర్యటన లో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోకలిసి రాష్ట్రానికే ఆదర్శవంతంగా నిర్మించి, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం ను సమర్థవంతంగా నిర్వహిస్తున్న సి.కె.దిన్నె జెడ్పీ హైస్కూలులోని సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ ను నీతి ఆయోగ్ జాయింట్ సెక్రెటరీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆకాంక్షిత జిల్లా,ఆకాంక్షిత బ్లాకుల అభివృద్ధిలో భాగంగా.. జిల్లా కలెక్టర్ వినూత్న ఆలోచనతో పైలెట్ ప్రాజెక్టుగా అమలులోకి తీసుకొచ్చిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్వహణ గురించి ప్రాబరీ అధికారికి వివరిస్తూ... దేశంలోనే తొలిసారిగా సికె దిన్నె ఎంపిపి పాఠశాల ఆవరణ లో రూ.56 లక్షల తో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ అడ్వాన్స్ డ్ స్మార్ట్ కిచెన్ ద్వారా..ప్రతిరోజు చుట్టుపక్కల గ్రామాల్లోని 33 పాఠశాలల్లోని 1758 మంది విద్యార్థులకు శుచికరమైన రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందివ్వడం జరుగుతుందన్నారు. డిసెంబర్ చివరి నాటికల్లా కడప జిల్లాలోని 11 మండలాల్లో 33 స్మార్ట్ కిచెన్ల ద్వారా 1,24,689 మంది విద్యార్థులకు రుచి, శుచికరమైన ఆహారాన్ని అందిస్తామని తెలిపారు. జాయింట్ సెక్రెటరీ సంతోషాన్ని, సంతృప్తి ని వ్యక్తం చేసారు. సికె దిన్నె స్కూలు స్మార్ట్ కిచెన్ పనితీరు అద్భుతంగా ఉందని, రాష్ట్రానికే కాదు.. దేశానికే ఆదర్శంగా స్మార్ట్ కిచెన్ విధానం ను రూపొందించారని జిల్లా కలెక్టర్ ను ప్రాబరీ అధికారి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎడిపి నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్, డీఈవో శంషుద్దిన్, హౌసింగ్ పీడి రాజరత్నం,సమగ్ర శిక్ష ఏపీసి ఇంజినీరింగ్ అధికారులు, రెవెన్యూ, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## బహుద ప్రాజెక్టును డ్రోన్‌తో పరిశీలించిన పోలీసులు

నిమ్మనపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త



నిమ్మనపల్లి మండలం ముస్టూరు వద్ద గల బహుదా ప్రాజెక్టును నిమ్మనపల్లి పోలీసులు బుధవారం క్షేత్ర పరిశీలన చేస్తూ.. పరిసర ప్రాంతంలో డ్రోన్ సాయంతో పరిసరాలను పరిశీలించారు. ప్రజలు, రైతులు పశువుల కాపర్లు నీటి ప్రవాహం లోతట్టు భాగాన మరియు ప్రాజెక్టు నీటిలో గానీ వెళుతున్నారా లేదా ఇతర ఏమైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారా అన్న విషయాలపై నిగా ఉంచారు. బాగుదా ప్రాజెక్ట్ తనిఖీల్లో ఎస్ఐ తిప్పేస్వామి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచాలి

జమ్మలమడుగు, అక్టోబరు 29, ప్రభాతవార్త:



జమ్మలమడుగు సబ్ డివిజన్ పరిధిలో మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ తదితర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పోలీసు అధికారులను ఆదేశించారు. బుధవారం జమ్మలమడుగు అర్బన్ పీఎస్‌లో సబ్ డివిజన్‌లోని సీఐలు, ఎస్సైలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తీవ్రమైన కేసుల గురించి ఆరా తీశారు. సబ్ డివిజన్ పరిధిలోని జాతీయ రహదారిపై పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచాలని రాత్రి సమయంలో నేరాలు జరగకుండా గస్తీ పెంచాలని సూచించారు. వీక్లీస్టాఫ్ మీటింగ్ నిర్వహించాలని తెలిపారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. విలేజ్ విజిట్‌లను పెంచాలని, విలేజ్ పోలీసు అధికారులతో వారానికి ఒక సారి సమావేశం నిర్వహించాలన్నారు. సమావేశంలో జమ్మలమడుగు డీఎస్పీ కె.వెంకటేశ్వరరావు, సబ్ డివిజన్‌లోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

- ప్రొద్దుటూరు త్రీటౌన్ సీఐ వేణుగోపాల్

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 29, ప్రభాతవార్త:



శాంతిభద్రతల పరిరక్షలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని ప్రొద్దుటూరు త్రీ టౌన్ సీఐ వేణుగోపాల్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు బుధవారం ప్రొద్దుటూరు వైఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో పోలీసు అమరవీరుల వారోత్సవాల నేపథ్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా త్రీ టౌన్ సీఐ వేణుగోపాల్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ పోలీసు శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు శాఖ పనితీరు, వివిధ అంశాలపై ఇంజినీరింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. 1959, అక్టోబరు 21న లడఖ్‌లో హాట్ స్ప్రింగ్స్ వద్ద పది మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లను అక్రమంగా భారతదేశ భూభాగంలోకి వచ్చిన చైనా దేశం దళాలు బలిగొన్నాయని తెలిపారు. అమరవీరులైన వారి ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామని వివరించారు. దేశ రక్షణలో పోలీసు పాత్రను వివరించారు. ట్రాఫిక్ సమీప పోలీసు స్టేషన్‌లో పోలీసు వ్యవస్థ వరకే అనుకుంటారని, కానీ దేశ భద్రతకు సంబంధించి లీడ్ రోల్ పోషించేది కూడా పోలీసే అని గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి రోజు పోలీసులు తమ విధుల్లో పడే కష్టాన్ని గుర్తిస్తూ వారోత్సవాలలో భాగంగా స్మరించుకుంటున్నామన్నారు. పండగల సమయాల్లో అందరూ ఇళ్లలో ఉంటే పోలీసులు రోడ్లపై బందోబస్తు విధుల్లో ఉంటారని నిరంతరం ప్రజల పరిరక్షణకు అంకితమవుతారన్నారు. ప్రజలు కూడా లోతుగా ఆలోచించి పోలీసు శాఖకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ జయరామిరెడ్డి, అధ్యాపకులు, ఇంజినీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.



## టోటల్ హిప్ రీప్లేస్మెంట్ సర్జరీ. - తుంటి కీలుకు కృత్రిమ భాగాలు

మదనపల్లె క్రైమ్ అక్టోబర్ 29 ప్రభాతవార్త.



మదనపల్లి పట్టణం, సొసైటీ కాలనీలోని భాస్కర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ భాస్కర్ రెడ్డి అరుదైన సర్జరీ చేశారు. మదనపల్లికి చెందిన గంగిరెడ్డి తుంటి కీలు నొప్పితో ఆసుపత్రికి రాగా, ఈయనకు డాక్టర్ భాస్కర్ రెడ్డి టి హెచ్ ఆర్ ( టోటల్ హిప్ రిప్లేస్మెంట్) సర్జరీ చేసి దెబ్బతిన్న తుంటి కీలు భాగాన్ని తొలగించి దాని స్థానంలో కృత్రిమ భాగాలను ఏర్పాటు తుంటి మార్పిడి చేశారు. ఈ సర్జరీతో గంగిరెడ్డి తుంటి కీలు నొప్పి నుండి ఉపశమనంతో కలిగింది. అరుదైన చికిత్స చేసిన డాక్టర్ భాస్కర్ రెడ్డి ని పలువురు అభినందించారు. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ నగరాల్లో మాత్రమే జరిగే చికిత్స లు మదనపల్లిలోనే కావడంతో బాధితుడు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## కేసీ కాలువలో పడిపోయిన రక్షణ గోడ

దువ్వూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఇడమడక సమీపంలో కేసీ కాలువ నీటి ప్రవాహానికి ఉన్న రక్షణ గోడ బుధవారం భారీ వర్షాలతో పడిపోయినట్లు ఏఈ జమాల్ వల్లి తెలిపారు. ఈ రక్షణ కూడా నీటి ప్రవాహానికి కుడివైపున ఉన్నదని తెలిపారు. ప్రస్తుతానికి ఈ గోడ పడపోవడం వల్ల నీటి ప్రవాహానికి అడ్డంకులు ఉండవని తెలిపారు. కేసీ కాలువలో 244.150 వద్ద ఈ దయాఫ్రం వాల్ పడిపోయిందని అన్నారు. నీరు ప్రవహిస్తున్నప్పుడు ఈ గోడ రక్షణగా ఉంటుందన్నారు. ఈ గోడ పడిపోవడంతో పూర్తిగా నీరు తగ్గిన తర్వాత తాత్కాలికంగా ఇసుక బస్తాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. వేసవి కాలంలో పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేస్తామన్నారు. కేసీ కెనాల్ కు కుడివైపున ఈ గోడ పాక్షికంగా పడిపోయినట్లు గుర్తించామన్నారు. త్వరలో ఇసుక బస్తాలు వేసేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : నల్లేరు విశ్వనాథ్ రెడ్డి

పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:



బద్వేల్ నియోజకవర్గంలో తుఫాన్ కారణంగా వేల ఎకరాల్లో పంటలు నష్టపోయారని నియోజకవర్గ వైసిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రైతులు లక్షల్లో అప్పులు చేసి పంటలు వేసుకున్నా, వర్షం వల్ల అన్నీ నీటి పాలు అయ్యాయన్నారు. కాశినాయన మండలంలోని చిన్నాయపల్లె, కోడిగుడ్లపాడు గ్రామాల్లో నష్టపోయిన ఉల్లి రైతులను కలిసి వారి బాధలను స్వయంగా పరిశీలించి పరిస్థితులనుతెలుసుకున్నా మన్నారు. వ్యవసాయ అధికారులకు ఫోన్ ద్వారా సంప్రదించి, వెంటనే ప్రభుత్వం సహాయం అందించాలని కోరడం జరిగిందన్నారు. గతంలో జగన్ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు నేరుగా ఇన్సూరెన్స్ చెల్లింపులు , అన్ని సౌకర్యాలు కల్పించారని, కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతులను పూర్తిగా నిరక్ష్యం చేస్తోందన్నారు. తక్షణమే ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోకపోతే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.

## దెబ్బతిన్న వరి పంటను పరిశీలించిన ఆర్డీవో

పెండ్లిమర్రి, అక్టోబరు 29, ప్రభాతవార్త:

మండలంలో ఇటీవల కురిసిన మొంథా తుఫానుతో పలు పంచాయతీల్లో వరి పంట పూర్తిగా దెబ్బతిన్నది. బుధవారం ఈ విషయమై కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ పరిశీలించారు. దాదాపు 25 హెక్టార్లలో పంట దెబ్బతిందని ఆ నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని వ్యవసాయాధికారులు ఏవో సుమంత్‌రెడ్డి తెలిపారు. వెంటనే ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనురాధ, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.



## మంతయ్యును పరామర్శించిన వైసీపీ నేత

**కడప కార్పొరేషన్ అక్టోబర్ 29 ప్రభాతవార్త:**



కడప నగరం 48డివిజన్ బుడగ జంగం కాలనీలో నివాసం ఉంటున్న డివిజన్ వైసీపీ నాయకులు, బేడా బుడగ జంగం జిల్లా నాయకులు పస్తం అంజి తండ్రి మంతయ్యను వైసీపీ ఎస్ ఈ సి రాష్ట్ర సభ్యులు డాక్టర్ సోహెల్ అహమ్మద్ పరామర్శించారు. మంతయ్యకు ఇటీవల కడుపు నొప్పి (ఎర్నియా) ఆపరేషన్ చేశారు. విషయం తెలుసుకుని డాక్టర్ సోహెల్ అహ్మద్ మంతయ్యను పరామర్శించారు.

## బ్రహ్మారథం పడుతున్న ప్రజలు

**పులివెందుల అక్టోబర్ 29, ప్రభాత వార్త :**



మాట్లాడుతున్న వైయస్ మనోహార్ రెడ్డి

మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో వైయస్ అవినాష్ రెడ్డి సూచన మేరకు శ్రీ వైయస్ మనోహార్ రెడ్డి పిలుపుతో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజలు బ్రాహ్మ రథం పడుతున్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 15 వార్డు ఎర్రగుడిపల్లి వైయస్ మనోహార్ రెడ్డి ,మునిసిపల్ చైర్మన్ వర ప్రసాద్ , మున్సిపల్ పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్ కౌన్సిలర్ పురుషోత్తం మాజీ కౌన్సిలర్ కోళ్ల భాస్కర్ ,కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమోళి , వైసీపీ నాయకులు కృష్ణమూర్తి సూర్య నారాయణ మహిళా అధ్యక్షురాలు గురివింటి ఎల్లమ్మ ఆధ్వర్యం లో కోటి సంతకాల కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వైయస్ మనోహార్ రెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ప్రైవేటు పరం చేయడం వల్ల జరిగే అనర్థాలు గురించి ప్రజలకు వివరించడం జరిగింది .తదనంతరం ప్రజలు అందరూ సంతకాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సుబ్బయ్య ఓబులేసు నరసింహులు మోట శీను రాజా ,సుమిత్ర,,వినోద్ కార్తీక్, దేవి,వెంకటస్వామి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు సేవించే వారిపై డ్రోన్ నిఘా

**కడప, అక్టోబరు 29, ప్రభాతవార్త:**



గంజాయి, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప నగరం తాలూకా పోలీసు స్టేషన్ పరిధిలో గంజాయి సేవనం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది అత్యాధునిక డ్రోన్ కెమెరాల సాయంతో నిఘా ఉంచేలా చర్యలు చేపట్టారు. కడప తాలూకా సీఐ రెడ్డప్ప ఆధ్వర్యంలో ఎస్సై తులసీ నాగప్రసాద్ ఆయా ప్రాంతాలను జల్లెడ పట్టారు. అనుమానాస్పదంగా సంచరించే వారిపై నిఘా ఉంచడంతో పాటు గంజాయిని సేవించే వారిని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని గుర్తించేందుకు విస్తృత చర్యలు చేపట్టారు. బుధవారం నగరంలోని బుగ్గవంక పరివాహక ప్రాంతం, వినాయకనగర్, తారక రామా నగర్, రవీంద్రనగర్, మురాదియా నగర్, ఏఎస్ఆర్ నగర్ పరిసరాలలో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానాస్పదంగా సంచరించే వారిని గుర్తించే చర్యలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తులను క్షుణ్ణంగా విచారిస్తున్నారు. స్పెషల్ పార్టీ సిబ్బంది, డ్రోన్ ఆపరేటర్ పాల్గొన్నారు.

## గ్రామస్తుల చొరవతో కంప తొలగింపు

**కలసపాడు, అక్టోబర్ 29 ప్రభాతవార్త:**



గ్రామస్తుల చొరవతో కంప తొలగింపు కలసపాడు మండలం మండలంలోని లింగారెడ్డి పల్లి గ్రామంలో బసిరెడ్డి జయరాం రెడ్డి కాలనీ నుండి నుండి ఎస్సీ కాలనీ వరకు కంపని జెసిపితో బుధవారం మండల పంచాయతీ సెక్రటరీ సృజన తొలగింప చేశారు. అలాగే రాత్రి కురిసిన వానకు వచ్చిన నీళ్ల గ్రామం లోకి రాకుండా చేశారు.

## పరవాళ్ళు తొక్కుతున్న సగిలేరు వాగు

**పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:**



కాశినాయన మండలం, చెన్నవరం గ్రామం దగ్గర పరవాళ్ళు తొక్కుతూ ప్రవహిస్తున్న సగిలేరు వాగు ఈ సగిలేరు రావడంతో దాదాపు 15 గ్రామాల ప్రజలు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రతి సంవత్సరం వర్షం వచ్చినప్పుడల్లా చెన్నవరం, పాపిరెడ్డి పల్లె, కొండపేట, బాలరాజుపల్లె, బసనపల్లె, కొండరాజు పల్లె, ఆనం వారి పల్లె, నల్లేరు కొట్టాల, ఆకుల నారాయణ పల్లె, నాయన పల్లె, వరికుంట్ల, గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వాలు మాత్రం మారుతున్నాయి. కానీ బ్రిడ్జి నిర్మాణం కానీ ఎప్పుడు జరుగుతుందో అని ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామాల ప్రజల సౌకర్యార్థం బ్రిడ్జి నిర్మించి పూర్తిచేయాలని కోరుకుంటున్నారు.

## అక్కల్‌రెడ్డిపల్లి చెరువు పరిశీలన

**పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:**



రాష్ట్రంలో మొంథా తుఫాన్ సృష్టించిన బీభత్సంతో వాగులు, వంకలు పొంగి పొరలి బీభత్సం సృష్టించాయి. బద్వేల్ నియోజకవర్గంలో మంగళవారం కురిసిన వర్షం దాటికి పోరుమామిళ్ల మండలంలోని అక్కల్ రెడ్డిపల్లి చెరువుకు భారీ వరద నీరు చేరడంతో చెరువు కట్టకు గండి పడింది. గండి పడిన చెరువు కట్టను బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. అక్కడికి వచ్చిన స్థానికులతో మాట్లాడుగా వారు అనుకోకుండా భారీ వరద నీరు చేరడంతో చెరువుకు గండి పడిందని గండిని పూడ్చి పంటలను కాపాడాలని రైతులు ఆమెను కోరారు. వెంటనే విజయమ్మ ఇరిగేషన్ అధికారులను, ఇతర అధికారులను ఆదేశించి వరద నీటికి ప్రత్యామ్నాయ కాలువలు ఏర్పాటు చేసి జెసిపి తో చెరువుకు పడిన గండిని పుడ్చాలని అధికారులను ఆదేశించారు. వెంటనే అధికారులు జెసిబి తో వరద నీటిని ప్రత్యామ్నాయ మార్గం ద్వారా మళ్లించి జెసిబి తో గండిని పుడ్చారు.

## పారిశుద్ధ్య నిర్వహణపై సమీక్ష

**తొండూరు అక్టోబర్ 29 ప్రభాతవార్త :**

తొండూరు మండల అభివృద్ధి అధికారి కార్యాల యంలో నందు గౌరవ జిల్లా పంచాయతీ అధికారి అయిన జి.రాజ్యలక్ష్మి పంచాయితీ కార్యదర్శులు మరియూ ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ తో సమీక్షా సమావేశంఈ సమావేశం నందు పరిశుద్యం నిర్వాహణ తీస్కోవాల్సిన చర్యలు స్వామిత్వ మరియు ట్యాంక్ క్లోరినేషన్ గురించి తాగు సూచనలు ఇవ్వడం జరిగినదిఈ సమావేశం నందు మండల అభివృద్ధి అధికారి అయిన ఎస్ విష్ణు ప్రసాద్ ,డిప్యూట ఐనా శ్రీ రమాదేవి, పరిపాలన అధికారి అయిన కె శౌరి రెడ్డి మండల సిబ్బంది పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను పరామర్శించిన నాయకులు

**పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:**



పోరుమామిళ్ల బిజెపి మండల అధ్యక్షుడు నారిసెట్టి నాగేంద్ర ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పంట నష్టపోయిన రైతులను బుధవారం పరామర్శించారు. పోరుమామిళ్ల మండలంలోని టేకూరుపేట తిరువెంగళపురం ప్రజాసాహపేట కొండుగారిపల్లె గ్రామాల్లో మంతా తుఫాన్ వల్ల రైతులకు మొక్కజొన్న వరి మినుము పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. తడిసి మగ్గిపోయిన మొక్కజొన్నలను చూస్తే హృదయ విదారకంగా ఉంది కోతకు వచ్చిన వరి పంట పైన నీరు ప్రవహిస్తూ పంట పూర్తిగా మునిగిపోయింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ రాష్ట్ర నాయకులు నారోజు రమణాచారి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, మండల ఉపాధ్యక్షులు పోకల బ్రహ్మయ్య, కందుకూరు చెన్నయ్య, మండల కార్యదర్శి మోహన్ రెడ్డి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి వంకదారి జయరాం తదితరులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్ల చెరువు పరిశీలన



**పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:**

బద్వేలు నియోజకవర్గ పర్యటనలో భాగంగా బుధవారం సాయంత్రం పోరుమామిళ్ల మండలం దమ్మనపల్లె పరిధిలోని పోరుమామిళ్ల చెరువును జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. చెరువు పరిశీలనలో భాగంగా నీటి మట్టం, చెరువు విస్తీర్ణం, ఆయకట్టు విస్తీర్ణం, నీటి వాడకం తదితర అంశాలను నీటి సంఘం సభ్యులు, ఇరిగేషన్ అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడి వర్షాల నేపథ్యంలో రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, పోరుమామిళ్ల తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, నీటి సంఘం చైర్మన్ తోట వెంకటయ్య, ఇరిగేషన్, రెవెన్యూ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మద్యం గుర్తించేందుకు యాప్

**పీలేరు అక్టోబర్ 2 ప్రభాతవార్త:**



తనిఖీ చేస్తున్న ప్రొహిబిషన్ అధికారులు

పీలేరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి బుధవారం తన సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు మద్యం దుకాణాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా లైసెన్స్, మద్యం నిల్వలు, అమ్మకాలు తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సీఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ మద్యం ప్రామాణికతను నిర్ధారించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' పేరుతో ప్రత్యేక యాప్‌ను ప్రారంభించిందన్నారు. ఈ యాప్ ద్వారా మద్యం బాటిల్‌పై ఉన్న బార్‌కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా అది అసలైనదా లేక నకిలీనా అని సులభంగా తెలుసుకోవచ్చని అన్నారు. ప్రస్తుతం మార్కెట్లో 'సురక్ష' పేరుతో పలు యాప్‌లు అందుబాటులో ఉన్నప్పటికీ, మద్యం ప్రామాణికతను చెక్ చేయడానికి ఉపయోగపడేది ప్రభుత్వ ఆధ్వర్యంలో రూపొందించిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ మాత్రమే అని. ప్రజలు మద్యం కొనుగోలు చేసే సమయంలో ఈ యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని తెలియజేశారు. ఇలా చేస్తే నకిలీ మద్యం విక్రయాలను అరికట్టడంలో సహకారం అందించినట్లవుతుందని కూడా ఆయన చెప్పారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ గుణశేఖర్, సి.హెచ్. గురువయ్య, ఎన్.యం. రత్నం, రెడ్డి శేఖర్, ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ హేయమైన చర్య

**పీలేరు అక్టోబర్ 29 ప్రభాతవార్త:**



సంతకాలు సేకరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే

మెడికల్ కాలేజీలను ప్రయివేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని యర్రగుంట్లపల్లె, కాకులారంపల్లె, వేపులబైలు పంచాయతీలలో మెడికల్ కాలేజీలను ప్రయివేట్ అప్పగించరాదని కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంస్థలకు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్రెడ్డి పేద విద్యార్థులకు వైద్యవిద్య అందించడమే లక్ష్యంగా 17 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. గత ప్రభుత్వంలో 7 మెడికల్ కళాశాలల నిర్మాణం పూర్తైందని తెలిపారు. 10 కళాశాలల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. మరో రూ. 5 వేల కోట్లు ఖర్చు పెడితే కళాశాలల నిర్మాణాలు పూర్తి అవుతాయని చెప్పారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు చేతగానితనంతో పేద, మధ్య తరగతి విద్యార్థుల ప్రయోజనాలు పట్టించుకోకుండా మెడికల్ కళాశాలలను ప్రయివేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని విద్య అందనంత దూరం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ దండు జగన్మోహన్రెడ్డి. సర్పంచ్లు చంద్రారెడ్డి, హారిణి, చెంగల్రాయుడు, అమరనాథరెడ్డి, ఎన్.వి. చలపతి, నరేంద్రరెడ్డి, భాస్కరెడ్డి, బుల్లెట్ శేఖర్, నిరంజన్ రెడ్డి, మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, భరతభూషణ్ రెడ్డి. ఇర్ఫాన్. లోక, మధుసూదన్ రెడ్డి, నాగభూషణంరెడ్డి, భాస్కర్ రెడ్డి, యర్రంరెడ్డి, లోకనాథరెడ్డి, రమేష్ రెడ్డి, గురవయ్య, చలపతినాయుడు, జయరామ్, వీరయ్య, చక్రధర్, ఎన్.వి. చలపతి, లోకనాథరెడ్డి, నాగభూషణం, కాలనీచిన్న, షబ్బీర్, మునీర్, రియాజ్, అవీద్, తదిరులు పాల్గొన్నారు..

## గడిలో కుక్కల బెడద - భయాందోళనలో ప్రజలు

**కలికిరి, అక్టోబరు 29, ప్రభాతవార్త:**

మండలంలోని పల్లఓలు పంచాయతీలోని గడి గ్రామంలో కుక్కల బెడద ఎక్కువ కావడంతో స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వీధుల్లో గుంపులు గుంపులుగా కుక్కలు వచ్చి మనుషులపై దాడి చేయడం జరుగుతోంది. దీంతో పాటు కుక్కలు నడివీధుల్లో గుంపులుగా రావడం వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికే పలువురు కుక్కల దాడికి గురై ఆసుపత్రి పాలైన సంఘటనలు ఉన్నాయి. కుక్కల బెడద తొలగించాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



## రక్తదానంతో ఒక ప్రాణం కాపాడవచ్చు,

**మైదుకూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**



రక్తదానంతో ఒక ప్రాణం కాపాడవచ్చని డిఎస్పి రాజేంద్రప్రసాద్ అన్నారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా స్థానిక నంద్యాల రోడ్డు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ రక్తదానం చేయడంతో మనకు తెలియకుండానే ఎంతో మంది ప్రాణాలు కాపాడుతున్నామన్నారు. ఆపదలలో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, యువతతో పాటు ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అర్బన్ సి.ఐ రమణారెడ్డి, రూరల్ సి.ఐ శివ శంకర్, కాజీపేట సిఐ వంశీధర్, బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప, రూరల్ సీఐ కృష్ణయ్య, ఎస్సై సుబ్బారావు, ఏఎస్ఐ రాంభూపాల్ రెడ్డి ,సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు, హాస్పిటల్ డైరెక్టర్ యాపరాల చిన్న, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండి చెరువులను కాపాడాలి



**గోపవరం. అక్టోబర్ 29 ప్రభాతవార్త .**

ఆకస్మిక వరదల పట్ల అప్రమత్తంగా ఉండి చెరువులను కాపాడాలి బద్వేల్ నియోజకవర్గం లోని పలు చెరువులను అధికారులతో కలిసి పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మిపత్తుల కారణంగా చెరువు కట్టలు తెగిపోకుండా జాగ్రత్త తీసుకోవాలి ముంపు గ్రామాలను పునరావాసాలకు తరలించాలిచెరువులు నిండిన తర్వాత వరదను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్ళించాలిఅవసరమైతే మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి మొంథా తుఫాను ప్రభావంతో ఆకస్మికంగా భారీ వరద నీరు చేరుతుండటంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చెరువులలో నీరు ప్రమాద స్థాయికి చేరుకుంటుంది. బద్వేల్ మాజీ శాసన సభ్యురాలు విజయమ్మ బుధవారం నాడు ఇరిగేషన్ అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి నియోజకవర్గంలోని పలు చెరువులను పరిశీలించారు. గోపవరం మండలంలోని సంద్రపల్లి చెరువు, సంగసముద్రం చెరువులను అధికారులతో కలిసి పరిశీలించారు. కాగా చెన్నంపల్లి చెరువును పరిశీలించిన విషయం తెలిసిందే. చెరువుల్లోకి చేరే ఆకస్మిక వరద నీరుని అంచనా వేసి చెరువు కట్టలు తెగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. చెరువు కింద ముంపు గ్రామాలను నీటి ప్రవాహం అంచనా వేసి ప్రమాదం జరగకముందే పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. చెరువులు నిండి అలుగు ద్వారా నీరు ప్రవహించడం కంటే అధికంగా వరద వస్తుంటే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వరద నీటిని మళ్లించి చెరువు కట్టలు తెగిపోకుండా కాపాడాలన్నారు. అవసరమైతే చెరువు కట్టలకు మరమ్మత్తులు చేసి నీటిని ఇతర మార్గాలకు మళ్లించి చెరువులను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు ప్రజలకు తగు జాగ్రత్తలు తెలియజేశారు

## అలుగు పారిన యల్లమరాజు చెరువు.



**చిట్వేలి, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

మట్లిరాజుల కాలంలో నిర్మితమై 600 ఎకరాల విస్తీర్ణం, 1500 ఎకరాల ఆయికట్టు, ఉమ్మడి జిల్లాలో రెండవ అతిపెద్ద చెరువుగా నిలిచి, మండలంలో 10 గ్రామాల ప్రజలకు సాగునీటికి,తాగు నీటిని అందిస్తున్న యల్లమరాజు చెరువు మొంథా తుఫాను తోడవడంతో పూర్తిస్థాయిలో నిండి బుధవారం ఉదయం అలుగు పారింది. రైతులు ఆనందం వ్యక్తం ఏడాదిపాటు భూగర్భ జలాలలో నీరు పుష్కలంగా ఉంటుందని , నీటి ఇక్కట్లు ఉండవని ధీమా వ్యక్తపరిచారు. స్థానిక ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్,యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి స్థానిక కూటమి నాయకులతో కలిసి చెరువు పరిస్థితిని సమీక్షించారు. చెరువులోకి గుండాల కోన వంక నుంచి నీటి చేరుక ఉంటుందని చెరువు కట్టకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చెరువు బండలను బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. చెరువు కాలువలు మరమ్మత్తును వెంటనే చేపట్టి రైతులకు అందుబాటులోకి తేవాలన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మాదాసు నరసింహ,శివప్రసాద్ రాజు, బొంతల నాగేశ్వరరావు, దొండ్లవాగు మధు, తుపాకుల పెంచలయ్య, మన్మథ, రియాజ్, అవినాష్, సాయి, నాగేష్, యానాది రాజు, ఈశ్వరయ్య, నరసింహులు, సుధాకర్ ,పవన్ రాజు ,రోళ్ల సునీల్, రామకృష్ణ, కొత్తపల్లి ఈశ్వరయ్య, నాగరాజు, శివకుమార్ రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త బ్రాడ్ గేజ్ రైల్వే మార్గంపై నిర్లక్ష్యం ఎందుకు?

**వేంపల్లె :అక్టోబర్:29:(ప్రభాత వార్త)**



రాయలసీమ సమగ్రాభివృద్ధికి తోడ్పడే కడప, రాయచోటి, మదనపల్లి, బెంగళూరు నూతన రైల్వే బ్రాడ్ గేజ్ మార్గంపై నిర్లక్ష్యం ఎందుకు? అని మాజీ రాజ్యసభ సభ్యుడు డా.ఎన్.తులసిరెడ్డి, సిఎం చంద్రబాబు ని సూటిగా ప్రశ్నించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెండింగ్ రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై సిఎం చంద్రబాబు సమీక్షించారన్నారు. నడికుడి, కాళహస్తి, గుంటూరు, గుంతకల్లు, రాయదుర్గం, తుంకూర్, గుణదల, ముస్తాబాద్ బైపాస్ తదితర రైల్వే ప్రాజెక్టులపై సమీక్షా చేశారని, వీటికీ సంబంధించి రాష్ట్ర వాటా కింద నిధులకు ఇబ్బంది లేదన్నారన్నారు. అలాగే శ్రీకాళహస్తి రైల్వేలైన్ కీ రూ. 27 కోట్లు విడుదల చేయాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించిన విషయాన్ని తెలియజేశారు. అయితే కడప, రాయచోటి, మదనపల్లి, బెంగళూరు రైల్వే మార్గంపై సమీక్ష జరగక పోవడం శోచనీయం అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం 2008-09లో రూ. 3038 కోట్ల అంచనాతో 225 కి.మీ. పొడవుతో నూతన బ్రాడ్ గేజ్ రైల్వే మార్గాన్ని మంజూరు చేసిందన్నారు. దీనికి సంబంధించి 50 శాతం కేంద్రం, 50 శాతం రాష్ట్రం భరించేలా మంజూరు కావడం జరిగిందన్నారు. అప్పటి రైల్వే మంత్రి మునియప్ప నిర్మాణ పనులకీ శంకుస్థాపన చేశారన్నారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం నాలుగు దశల్లో పూర్తి కావాలని, మొదటి దశ కింద కడపపెండ్లిమర్రి వరకు పూర్తైందని, రూ.351 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర వాటా కింద రూ.132.39 కోట్లు విడుదల చేశారన్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర వాటా ఇవ్వని కారణంగా ఆ పనులు ఆగిపోయినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా ఆ పనులు ప్రారంభం కాకపోవడం శోచనీయం అన్నారు. ఈ ప్రాజెక్ట్ పై సిఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించి, రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## కళాశాలలను ప్రైవేట్ పరం చేయడం అన్యాయం



**వేంపల్లె :అక్టోబర్ 29:(ప్రభాత వార్త)**

రాష్ట్రంలోని పులివెందులతో సహా మిగిలిన మెడికల్ కళాశాల లను ప్రైవేట్ పరం చేయడం అన్యాయమని వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి, వైకాపా మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి లు ధ్వజమెత్తారు. బుధవారం స్థానిక ఆయా ప్రాంతాల్లో కోటి సంతకాల సేకరణను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైకాపా పాలనలో మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థుల పక్షాన నిలబడి మెడికల్ కళాశాలల ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ఎంతో మంది పేద, మధ్య తరగతి, బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థుల కోసం, వీరి భవిష్యత్ కి భరోసా కల్పించే దిశగా మెడికల్ కళాశాల లను ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అందుకు విరుద్ధంగా కార్యచరణ రూపొందిస్తూ ఆ కళాశాల లను ప్రైవేట్ పరం చేయాలనుకోవడం సిగ్గు చేటన్నారు. అంతేకాకుండా నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసి), పులివెందుల మెడికల్ కళాశాలకు 50 సీట్లు మంజూరు చేస్తే వీటిని రద్దు కోరుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం లేఖ రాసిన విషయాన్ని గుర్తు చేశారు. వైద్య విద్యను ప్రైవేట్ పరం చేయడం ద్వారా పేదలు వైద్య విద్యకు, ఉచిత వైద్యానికి దూరం అవుతారన్నారు. వెంటనే ఆ నిర్ణయాన్ని విరమించు కోవాలని, జీఓ 590 ని వెంటనే సంహరించు కోవాలని కూటమి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, సీనియర్ నాయకులు నేతలు రామచంద్రారెడ్డి, మణిగోపాల్ రెడ్డి, ప్రచార విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా, షేక్షావలి, కటిక చంద్ర, సుధాకర్, హబిబుల్లా, బాబా ఫకృద్దీన్, కమతం రాజా, నాగేంద్ర, మధు, సాయి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌జైలు విజిట్

**కడప, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, గౌరవ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప డాక్టర్ సి.యామిని వారి సూచనల మేరకు గౌరవ సెక్రటరీకంసీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు రాజంపేట మరియు బద్వేల్ సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ లను విజిట్ చేయడం జరిగినది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్ జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏవైనా సమస్యలుంటే రాజంపేట మండల న్యాయ సమితిని, బద్వేలు మండల న్యాయ సేవా సమితిని, మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మరియు బద్వేల్ సబ్ జైలుల సూపరిటెంట్ లు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు మరియు ఖైదీలు పాల్గొన్నారు.



బద్వేలు పట్టణంలో డ్రైనేజీ పరిశీలన.

## పీబీసీ రిజర్వాయర్ గేట్లు ఎత్తివేత

**పులివెందుల, అక్టోబర్ 29, ప్రభాత వార్త :**

మొంథా తుఫాను ముప్పు మరియు భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో తక్షణ ముందుజాగ్రత్త చర్యగా పార్నపల్లె వద్ద ఉన్న పీబీసీ రిజర్వాయర్ గేట్లను ఈ రోజు ఎత్తి, నీటిని దిగువకు విడుదల చేశామని లోతట్టు ప్రాంతాల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలి అని తుంగభద్ర ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నీటిని విడుదల చేసిన అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వాతావరణ శాఖ రాబోయే రెండు, మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించినందున, రిజర్వాయర్‌కు వరద ఉధృతి పెరిగే ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని గేట్లు ఎత్తివేసి నీటిని విడుదలకు చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.మొంథా తుఫాను కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజల భద్రతే మా ప్రథమ కర్తవ్యమని భారీ వర్షాల వలన వరద ఉధృతి ఇంకా పెరిగే అవకాశం ఉన్నందున, అవసరమైతే రిజర్వాయర్ అన్ని గేట్లు ఎత్తివేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామనీ రిజర్వాయర్ దిగువ ప్రాంతాలలో నివసించే ప్రజలు, ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని, నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ అధికారులు జారీ చేసే సూచనలను తప్పక పాటించాలి అని హెచ్చరించారు. జలవనరుల శాఖ అధికారులు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల నాయకులు విశ్వనాథరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**పాస్‌పోర్ట్ పోయినది**

ఆవులకుంట భార్గవి, D/o ఆవులకుంట శ్రీనివాసులు, బూడిద గుంటపల్లి (విలేజ్), మద్దిరేవుల (పోస్ట్), లక్కిరెడ్డిపల్లి (మండలం), అన్నమయ్య జిల్లా- 516257 పాస్ పోర్ట్ నెంబర్ : S6245970 నెంబర్ గల పాస్ పోర్ట్ పోయినది. దొరికినచో ఈ క్రింది నెంబర్‌కు గాని పై అడ్రస్‌కు గాని తెలుపగలరు. ఫోన్: 9676523680.

**పాస్‌పోర్ట్ పోయినది**

రసం మల్లికార్జున రెడ్డి, S/o రసం రమణారెడ్డి, గాండ్లపల్లి (విలేజ్), నీలకంఠరావు పేట (పోస్ట్), రామాపురం (మండలం), అన్నమయ్య జిల్లా 516504. పాస్ పోర్ట్ నెంబర్: S2395273 నెంబర్ గల పాస్ పోర్ట్ పోయినది దొరికినచో ఈ క్రింది నెంబర్‌కు గాని పై అడ్రస్‌కు గాని తెలుపగలరు. ఫోన్ 8978007396.

# అధిక వర్షాలతో నష్టపోయిన రైతులను కేంద్రం ఆదుకోవాలి : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు అక్టోబర్ 28 ప్రభాతవార్త



రాష్ట్రంలో కురుస్తున్న అధిక వర్షాల వల్ల ప్రొద్దుటూరు నియోజకవర్గంలో రైతులు నష్టపోయి ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టితో రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో పత్తి మినుము కంది వరి పంటలు నీటితో మునిగిపోయి పంట దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందన్నారు. నీట మునగటంతో వరికి దెగులు సోకుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితులలో రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తే తప్ప తిరిగి పంటను వేసుకునే పరిస్థితి లేదన్నారు. ఇదే విషయంపై సిఎంకు తాను లేఖ ద్వారా తెలిపానని, జిల్లా కలెక్టర్‌కు వ్యవసాయ అధికారులకు కూడా పంపానన్నారు. సీఎం చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వ సహాయంతో రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రొద్దుటూరు రాజుపాలెం మండలాల పరిధిలో ప్రధాన రహదారులతో పాటు గ్రామీణ ప్రాంతాల రోడ్లు అధిక వర్షాల వల్ల గుంతల మయం అయ్యాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి రోడ్ల మరమ్మతులు చేపట్టడమే కాకుండా తిరిగి నిర్మించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, ఘంటసాల వెంకటేశ్వర్లు రాజేశ్వర్ రెడ్డి చౌడం వెంకట కొండయ్య పాల్గొన్నారు.

## వీధి కుక్కల పట్టివేతపై నిరసన

మదనపల్లె క్రైమ్, అక్టోబర్ 29 ప్రభాతవార్త.



పట్టణంలో రెండు రోజులుగా అనధికారికంగా వీధి కుక్కలను బంధించి, తీసుకెళ్తున్న వారిని పట్టణ ప్రజలు అడ్డుకున్నారు. ఈ చర్య చట్ట విరుద్ధమని వాదిస్తూ, ప్రజలు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం సర్వో హోం షెడ్ వెల్నెస్ ట్రస్ట్ ప్రతినిధులు ప్రజలతో కలిసి బసినికొండ వద్ద ఆటోలో కుక్కలను తీసుకుంటున్న వారిని అడ్డగించారు. ట్రస్ట్ ప్రతినిధులు, ప్రజలు, గర్భిణీ కుక్కలను, వయసు మళ్ళిన కుక్కలను తీసుకువెళ్లి చంపేస్తున్నారని మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్లో ఫిర్యాదు చేశారు. ఈ చర్య చట్ట విరుద్ధమని గట్టిగా వాదించారు. అనిమల్ బర్త్ కంట్రోల్ (జంతు జనన నియంత్రణ) మాత్రమే చేయాలని, వీధి కుక్కలను చంపితే కోర్టుకు వెళ్లడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ విషయమై మదనపల్లి తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రజలు, జంతు సంరక్షణ సంస్థల ఆందోళనతో మదనపల్లిలో కుక్కల అనధికార పట్టివేత విషయం చర్చనీయాంశమైంది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం

మదనపల్లి క్రైమ్ అక్టోబర్ 29 ప్రభాతవార్త.




మదనపల్లె కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మల్లెల పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని యూత్ జిల్లా అధ్యక్షులు ఆనంద్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నిగరా సుల్తానాలు తెలిపారు. బుధవారం మదనపల్లె ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మదనపల్లి నియోజకవర్గంలో అన్ని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను పోటీకి నిలబెట్టి గెలిపించుకుంటామన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలోకి మునిస్వామి నాయక్ ను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కిషోర్, రాజశేఖర్, అబు జుబేద్, అనిత తదితరులు పాల్గొన్నారు.

## జూదం మత్తులో మోసపోతున్న ప్రజలు

ప్రొద్దుటూరు అక్టోబర్ 29 ప్రభాతవార్త



జూదం ఆడించేందుకు కొంతమంది టిడిపి నాయకులు ప్రొద్దుటూరు ప్రజలను సమూహంగా గోవాకు తరలించి మోసం చేసి లక్షల రూపాయలు దండుకుంటున్నారని పోలీసులు చర్యలతో వాటిని అరికట్టాలని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి కోరారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్పర్సన్ ఛాంబర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ క్యాసినో ఆడించేందుకు ఇటీవల కొంతమంది టీడీపీ నాయకులు సుమారు 352 మందిని గోవాకు తరలించారని, జూదమాడి మోసపోయిన బాధితుల గోడును పోలీసులకు ప్రజలకు వివరించేందుకే ఈ సమావేశం అన్నారు. జూదంలో ప్రతి ఒక్కరూ లక్షల డబ్బులు పోగొట్టుకున్నారే తప్ప ఏ ఒక్కరూ గెలుచుకున్న పాపాన పోలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారంటే టిడిపి నాయకులు ఏ మేరకు వారిని మోసం చేశారో అర్థం చేసుకోవచ్చు అన్నారు. జిల్లా ఎస్పీ మరియు ప్రొద్దుటూరు డిఎస్పి చర్యలు తీసుకొని తరలించడానికి అరికట్టాలని అంతేగాకుండా తరలించిన నాయకులపై చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కొందరికి మోదం... ఇంకొందరికి కేదం

బద్వేల్ ,అక్టోబర్ 29, ప్రభాతవార్త



ప్రస్తుత పరిస్థితుల్లో తుఫాన్ ప్రభావం కారణంగా కొన్నిచోట్ల చెరువులోకి నీరు చేరి పంటలు వేసుకునేందుకు వీలుగా అన్నదాతలు ఆనందపడుతుంటే... మరోవైపు చేతికొచ్చిన పంట నష్టపోయి మరి కొంతమంది రైతులు బాధను వ్యక్తం చేస్తున్నారు. బద్వేల్ మండలం గుండం రాజు పల్లెలో ఇటీవల కురిసిన తుఫాన్ కారణంగా వరి పంట నిట మునిగింది. కోతకు వచ్చే సమయానికి పంట పొలాల్లోకి నీరు చేరడంతో వరి పంట నేలకొరిగింది. అలాగే పొలంలోనే మొలకలు రావడంతో అన్నదాతలు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని అన్నదాతల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇన్ని రోజులు నీరు లేక పలు అగచాట్లు పడిన అన్నదాతలు ,చెరువులకు నీళ్లు రావడంతో కొవైపు ఆనందం వ్యక్తం చేసిన మరోవైపు చేతికొచ్చిన పంట నాశనం కావడంతో బాధను వ్యక్తం చేస్తున్నారు. రైతుల ప్రభుత్వం గా చెప్పుకునే కూటమి ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## పరవాళ్ళు తొక్కుతున్న సగిలేరు వాగు

కాశినాయన అక్టోబర్ 29 ప్రభాతవార్త:



మండలంలోని చెన్నవరం గ్రామం దగ్గర పరవాళ్ళు తొక్కుతూ ప్రవహిస్తున్న సగిలేరు వాగు ఈ సగిలేరు రావడంతో దాదాపు 15 గ్రామాల ప్రజలు రాకపోకలు నిలిచిపోయాయి ప్రతి సంవత్సరం వర్షం వచ్చినప్పుడల్లా చెన్నవరం, పాపిరెడ్డిపల్లె, కొండ పేట, బాలరాజు పల్లె, బసనపల్లె, కొండరాజు పల్లె, ఆనంవారిపల్లె, నల్లేరు కొట్టాల, ఆకులనారాయణపల్లె, నాయనపల్లె, వరికుంట్ల, గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వాలు మాత్రం మారుతున్నాయి కానీ బ్రిడ్జి నిర్మాణం కానీ ఎప్పుడు జరుగుతుందో అని ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామాల ప్రజల సౌకర్యార్థం బ్రిడ్జి నిర్మించి పూర్తిచేయాలని కోరుకుంటున్నారు.

## తుఫాను దాటికి కుంగిన ఇంటి పైకప్పు

ముద్దనూరు,అక్టోబర్ 29, ప్రభాతవార్త:



మండల పరిధిలోని నల్లబల్లె గ్రామపంచాయతీలో మంగళవారం కురిసిన తుఫాను వర్షం దాటికి గ్రామానికి చెందిన అభిషేకం మట్టి మిద్దే పైకప్పు కుంగి కొంతమేర కూలిపోయి, మిద్దె కూలిపోయే స్థితిలో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. సిబ్బంది ఘటనా స్థలాన్ని చేరుకొని పరిశీలించి వారిని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు సచివాలయ సిబ్బంది లక్ష్మణ్ పేర్కొన్నారు.

## దోమలు పుట్టకూడదు కుట్టకూడదు.

బద్వేలు అక్టోబర్ 29, ప్రభాతవార్త



దోమలు పుట్టకూడదు, కుట్టకూడదని తొట్టిగారి పల్లె వైద్యాధికారి వినయ్ కుమార్ అన్నారు. బద్వేల్ మండలం తొట్టిగారి పల్లెలో దోమలను నివారించాలంటూ భారీ ర్యాలీ జరిగింది. పరిసరాలను శుభ్రంగా పెట్టుకోండి. ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే పాటించండి. దోమల నివారణకు దోమతెరలు శ్రేయస్కరం అంటూ, నినాదాలు చేస్తూ, ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ, దోమలను నివారించాలంటే లార్వాను పూర్తిగా నివారించాలన్నారు. నీరు నిల్వ లేకుండా చేసుకోవాలన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి మాట్లాడుతూ, ప్రతిరోజు లార్వా ,ఫీవర్ పై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామన్నారు, ఫీవర్, ఇతర జబ్బులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు సమృద్ధిగా ఉన్నాయన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు పోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చంద్రావతి, టీవీ సూపర్వైజర్ ప్రసాద్, వెంకటమ్మ, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, ఏఎన్ఎం ఆశాలు, ప్రజలు పాల్గొన్నారు.

## జలా..వాసము నుండి కాపాడండి

పెనగలూరు అక్టోబరు 29 ప్రభాతవార్త



గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు పెనగలూరు ఉన్నత పాఠశాల వెనుకాల గల పెనగలూరు ఎగురు హరిజనవాడ ఎగు కొత్తపల్లి ముస్లిమ్స్ వీధిలలో కాపురం ఉంటున్న 30 కుటుంబాలు మూడు రోజుల నుంచి జలవాసం చేస్తున్నామని ఇళ్లలో నాలుగు అడుగుల మేర నీరు నిల్వ ఉండడంతో ఇంటిలోని వస్తువులన్నీ వదిలేసి తెలిసిన వారిలలో ఉన్నామన్నారు. బుధవారం పెనగలూరు తాసిల్దారు అమరేశ్వరి టిడిపి నాయకులు బిఎల్ నరసింహారెడ్డి శామీర్ భాష ఆకుల చిన్నాలకు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. మంథా తుఫాను కారణంగా ప్రజలెవరు ఇబ్బంది పడకూడదని వారిని అన్ని విధాల ఆదుకోవాలని పాలకులు పదేపదే చెబుతున్నా అధికారులు కన్నెత్తి చూసిన పాపాన పోలేదన్నారు. ఈ సందర్భంగా తాసిల్దారు అమరేశ్వరి కాలనీవాసులతో మాట్లాడుతూ ఇప్పటిదాకా ఈ కాలనీలో ఇంత ప్రధానమైన సమస్య ఉందని ఎవరో తమకు తెలపలేదని, నీటి తీసేసి, కాలనీవాసులను ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

## పశుగ్రాసం కోసం వెళ్లినప్పుడు అప్రమత్తంగా ఉండాలి

పెనగలూరు అక్టోబర్ 29 ప్రభాతవార్త



మండలంలో పాడి రైతులు తమ పశువుల మేత కోసం పొలాలకు వెళ్ళినప్పుడు అప్రమత్తంగా ఉండాలని కార్ల వారి పల్లి వెటర్నరీ డాక్టర్ సురేష్ బాబు రైతులకు సూచించారు. మంగళవారం చక్రంపేట నారాయణ నెల్లూరులోని పాడి రైతులకు మొంతా తుఫాన్ వల్ల కురుస్తున్న భారీ వర్షాలకు పొలాలకు వెళ్లి పాడి రైతులకు కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పశుదాన సహాయకుడు బసవరాజు, ఏహెచ్ఏలు భార్గవి, హరిబాబు గోపాలమిత్ర పెంచలయ్య పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటల పరిశీలన

మైదుకూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:



మండలంలోని వనిపెంట కెవికె బృందం ఆదిరెడ్డిపల్లె, మిట్టమానుపల్లె, సోమిరెడ్డి పల్లె, కొత్తపల్లె, లెక్కల వారిపల్లె, లింగాల దీన్నే గ్రామాలలో తుఫాను ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. వరి, అరటి, పసుపు, టమోటా, గుమ్మడికాయ, మిరప, చిన్న గుమ్మడికాయ పంటలకు తీవ్ర నష్టం వాటిలినట్లు తెలియజేశారు. కూరగాయలలో ఒక లీటరు నీటికి 10 గ్రాముల యూరియా కలిపి వారానికి రెండుసార్లు స్ప్రే చేయండి. ఇనుము లోపాన్ని నియంత్రించడానికి పది లీటర్ల నీటిలో 50 గ్రాముల ఫెర్రస్ సల్ఫేట్ను కలిపి నిమ్మరసంతో కలిపి పిచికారీ చేయాలి. అదనంగా 50 కిలోల యూరియా, 25 కిలోల మ్యూరేట్ పొటాష్ మరియు 200 కిలోల వేప కేక్ కలపండి. అదనపు నీటితో ఎండబెట్టిన తర్వాత సాగులో అంతర సాగు చేయాలి. మొక్కలు కోలుకున్న తర్వాత లీటరు నీటికి 5 గ్రాముల స్థూల పోషక మిశ్రమం మరియు సూక్ష్మ పోషక మిశ్రమాన్ని 2.5 గ్రాములు ప్రత్యామ్నాయంగా ఒక వారం విరామంతో పిచికారీ చేయాల న్నారు. రైతులకు తగు సూచనలు తెలిపారు.

## నీటి ట్యాంకులను పరిశీలించిన ఎంపీడీవో

ఒంటిమిట్ట అక్టోబర్.29(ప్రభాత వార్త)

ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తుఫాను ప్రభావం ఎక్కువగా ఉండటం చేత మండలంలో అధిక వర్షపాతం నమోదు అవుతూ ఉండడంతో మండల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని బుధవారం ఎంపీడీవో సుజాత తెలియజేసింది. ముందుగా ఆమె మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని నిల్వ ఉంచిన మంచి నీటి ట్యాంకులను పంచాయతీ కార్యదర్శి సుధాకర్‌తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు గ్రామస్తులతో మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో విస్తారంగా వర్షాలు పడుతూ ఉండటం చేత ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కాచి వడబోసిన నీళ్ల త్రాగాలని నీరు మార్పు జరిగిందన్నారు. గ్రామంలో అధికారులు పర్యటించి దోమల నివారణకై ప్రజలకు పలు సూచనలు ఇచ్చి నిలువ ఉంచిన మంచినీటి ట్యాంకీలలో క్రిమి సంహారక మందులు పిచికారి చేయడం జరిగింది. ట్యాంకీల చుట్టూ పెరిగిన కంపచెట్లను పిచ్చి మొక్కలను తొలగించారు. గ్రామస్తులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు.



## పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్‌గా వాళీశ్వర్‌రెడి

రామసముద్రం,అక్టోబర్ 29ప్రభాతవార్త



మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ బలోపేతం కొరకు అహర్నిశలు పనిచేస్తున్న మండల సీనియర్ వైసీపీ నాయకులు గజ్జలవారిపల్లె ఈశ్వర్‌రెడ్డికి వైసిపి కేంద్ర కార్యాలయం నుంచి జిల్లా పదవి వరించాయి. ఈ నేపథ్యంలో మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వాలీశ్వర్ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వాలీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పదవి బాధ్యతలకు సహకరించిన మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి,మదనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త నిషార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు, వైసీపీ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపుతూ పార్టీ ఆదేశాల మేరకు సమస్యలు కొరకు కృషి చేస్తామని వైసీపీ పార్టీ కోసం సైనికునిగా పనిచేస్తానన్నారు.

## సీనియర్ టీడీపీ నాయకులు మృతి

రామసముద్రం అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండలంలోని నారిగానిపల్లె గ్రామ పంచాయతీ పూలకుంట్ల పల్లె గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు తలారీ శ్రీనివాసులు ఆకస్మికంగా బుధవారం మృతిచెందారు. ఇతను గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. టిడిపి లో క్రియాశీలకంగా ఉంటూ పార్టీ కి పంచాయతీలో బలమైన నాయకులుగా ఉండేవారు. ఇతని మృతి పట్ల పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు సంతాపం తెలిపారు. మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్, గజ్జలసీతప్ప, కొండూరు నారాయణరెడ్డి, కోవాకృష్ణమూర్తి, వికాస్ స్వామి, చిన్ను స్వామి, కాప్పల్లె రమణ, లోకరాజు, శీన,రంగాని వెంకటేష్,పెద్దకురప్పల్లె మాజీ సర్పంచ్ రెడ్డిశేఖర్ బందేలశివ, నాగరాజు, చెంగారెడ్డి, వేణు, ఎల్ శివ, సలీం పలవురు పుర ప్రముఖులు భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

తొండూరు అక్టోబర్ 29 ప్రభాతవార్త :

మండలంలోని అగడూరు గ్రామ సమీపంలో ముళ్లపదల మాటున పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను ఎస్సై ఘనమద్దిలేటి అరెస్టు చేసినట్లు తెలిపారు. బుధవారం తొండూరు పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ సమాచారం అందిన మేరకు వివిధ స్థావరంపై దాడులు చేసి ఆరుగురు పేకాట రాయులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న రూ.1630లను స్వాధీనం చేసుకున్నామన్నారు ఇలాంటి ఘటనలు మండలంలో ఎక్కడైనా జరిగితే తమకు సమాచారం అందించాలని అందించిన వారి యొక్క పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు అలాగే గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలు ఆన్లైన్ గేమ్లు ఎవరైనా ఆడినచో వారిపై తగు చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మరియు కానిస్టేబుళ్ల పాల్గొన్నారు.

## అనారోగ్యంతో హెడ్ కానిస్టేబుల్ మృతి

రామసముద్రం అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ (56) బుధవారం మృతి చెందినట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు. రాయచోటిలోని ఆయన స్వగృహంలో నిద్రలోనే మరణించారు. ఆయన మండల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యం బాధపడుతున్నారు.ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈయన మృతి చెందిన విషయం తెలుసుకున్న వెంటనే ఎస్సై రమేష్ బాబు, పోలీస్ సిబ్బందితో కలిసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చించారు.

## ఉద్యాన పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

సిద్ధవటం అక్టోబర్ 29 ప్రభాతవార్త



మండలంలోని పెద్దపల్లి, బొగ్గిడివారిపల్లి, నేకనాపురం గ్రామాలలో బుధవారం క్షేత్ర స్థాయిలో పసుపు, చామంతి, కూరగాయల తోటలు పరిశీలించి వర్షం తగ్గిన నేపథ్యంలో నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. ఉద్యాన అధికారి జయ భరత్ రెడ్డి మాట్లాడుతూ పంటల వారీగా సస్యరక్షణ చర్యలు చేపడితే పంటను సకాలంలో రక్షించుకోవచ్చునన్నారు. పసుపు మరియు కూరగాయ పంటలలో చేపట్టవలసిన నివారణ చర్యలు మురుగు నీరు సాధ్యమైన త్వరగా బయటకి పంపించాలన్నారు. వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు 13:0:45 10 గ్రాములు + ఫార్ములా4 4 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్ష సెంటర్ల పరిశీలన

లక్కిరెడ్డిపల్లి; అక్టోబర్ 29, ప్రభాతవార్త



డెస్కులను పరిశీలిస్తున్న కొండూరు శ్రీనివాస్ రాజు

2025–26 విద్యా సంవత్సరానికి మార్చిలో జరగబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షా సెంటర్‌లను బుధవారం అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఆఫీసర్ కొండూరు శ్రీనివాస్ రాజు పరిశీలించారు. సందర్భంగా సందర్భంగా విద్యా కమిషనర్ విజయరామరాజు ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. 2026 మార్చిలో జరగబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలు అన్నమయ్య జిల్లా మొత్తం 121 సెంటర్లు ఏర్పాటు చేశామని అందులో కొన్ని సెంటర్లలో విద్యార్థులకు వసతులు డెస్కులు, విద్యుత్తు సౌకర్యం, ఫ్యాన్లు, త్రాగునీరు వీటిపైన ఆరాధిస్తున్నామని ఆయన తెలిపారు పరీక్ష కేంద్రానికి వచ్చే విద్యార్థికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందన్నారు లక్కిరెడ్డిపల్లి లోని గతంలో మూడు సెంటర్లు ఉండేవని ప్రస్తుతం వసంత నుండి బట్టి రెండు సెంటర్లుగా వేస్తున్నట్లు రాయ తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, సూపర్డెంట్ రవికుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను గుర్తించి నమోదు చేయండి

లకిరెడ్డిపల్లి ; అక్టోబర్ 29, ప్రభాతవార్త



పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

తుఫాను వల్ల ఎవరైనా పొలాలు నీట మునిగే దెబ్బతిన ఉంటే వాటి వివరాలు నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ నారాయణ పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లి మండలంలోని రెడ్డివారిపల్లెలో వరి పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వచ్చిన తుఫాన్ ప్రభావం నేపథ్యంలో పంట నష్టంపై సమగ్రంగా పరిశీలించి వాటి వివరాలు రైతు పేరుతో సహా సేకరించాలన్నారు. అలాగే వర్షం వల్ల వరి పంట మునిగిపోతే నీరును తొలగించి వర్షం పూర్తిగా తగ్గిన తర్వాతే పంట పోత ప్రారంభించాలన్నారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలన్నారు రవి సీజనకు రైతులు సాగుకు సన్నద్ధం కావాలని ఈ రబీలు వర్షాలు బాగా కురుషాయని ప్రతి రైతు పంట సాగు చేసుకోవచ్చన్నారు రబీ కూడా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ఏడిఏ జయరాన్ని వ్యవసాయ అధికారి రాజా కుమారి రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థి

చిట్వేలి,అక్టోబర్ 29,ప్రభాతవార్త:



అండర్ 17 బాలుర వాలీబాల్ విభాగంలో జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి క్రీడలకు తమ పాఠశాల విద్యార్థి కె.జశ్వంత్ ఎంపికైనట్లు అక్షర పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జున, హెడ్ మిస్ స్రవంతి తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ఆదివారం కడప మాంటిస్సోరి హై స్కూల్ నందు నిర్వహించిన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలలో విజయం పొంది తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నందు జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు తమ విద్యార్థి జశ్వంత్ ఎంపికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో విజయం సాధించి, దేశ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని విద్యార్థికి సూచించారు. విద్యార్థి జశ్వంత్ ను, వ్యాయామ ఉపాధ్యాయుడు సుకుమార్ ను తోటి విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## దేవాదాయ కార్యనిర్వాహక అధికారికి వినతిపత్రం

సుండుపల్లె, అక్టోబర్ 29, ప్రభాతవార్త :



వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన సుండుపల్లెలోని పురాతన శివాలయం ప్రహరీ గోడ వర్షాల దెబ్బకు కూలిపోయింది. దీంతో బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అన్నమయ్య జిల్లా అధికారి విశ్వనాథం సూచనల మేరకు ఆలయ కార్యనిర్వాహక అధికారి కొండారెడ్డి వర్షానికి కూలిన గోడను, దెబ్బ తిన్న ప్రహరీని పరిశీలించారు. ఈ సందర్భంగా శివాలయ ప్రహరీ కూలిపోవడంతో ఆలయ ప్రాంగణంలోకి వివిధ రకాల జంతువులు వస్తుండడంతో ఆలయ పరిసరాలు శుభ్రత కోల్పోతున్నాయని నిధులు మంజూరు చేసి ప్రహరీ నిర్మించాలని భక్తులు ఆలయ కార్యనిర్వాహక అధికారి కొండా రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వీరుపాక్ష స్వామి దర్శనం :సుండుపల్లె శివాలయ పరిశీలనకు వచ్చిన ఆలయ కార్యనిర్వాహక అధికారి కొండారెడ్డి విరుపాక్ష స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చక పూజారి హరికృష్ణ అయ్యర్ గోత్ర నామార్చన చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

మాజీ సైనికుల సంఘం కార్పొరేషన్

## చైర్మన్‌గా కంచర్ల శ్రీనివాసులు నాయుడుకి ఇవ్వాలి

మదనపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త



మాజీ సైనికుల సంఘం కార్పొరేషన్ చైర్మన్ గా మదనపల్లికి చెందిన కంచర్ల శ్రీనివాసులు నాయుడును నియమించాలని పలువురు కోరుతున్నారు. సుమారు 20 ఏళ్ల పాటు భారతదేశ ప్రజలకు రక్షణగా ఉండి సేవ చేశారు. ఆ తర్వాత ఈయన పదవీ విరమణ పొందారు. మదనపల్లి డివిజన్ మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడిగా గత 20 సంవత్సరాలుగా కంచర్ల శ్రీనివాసులు నాయుడు తన సేవలను అందిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉన్న మాజీ సైనికుల కుటుంబాలకు ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ పరిష్కారం చేస్తూ కంచర్ల తన సేవలను అందిస్తున్నారు. మాజీ సైనికుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు, భూములు, పింఛన్లు, ఇతర సమస్యలను ఆయన దగ్గరుండి పరిష్కరిస్తున్నారు. ప్రతి రెండు లేక మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహిస్తూ, వారి సంక్షేమానికి కృషి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాజీ సైనికుల సంఘం కార్పొరేషన్ ను ఏర్పాటు చేసేలా ప్రయత్నాలు చేస్తుంది. ఒకవేళ ఏర్పాటు చేస్తే కంచర్ల శ్రీనివాసులు నాయుడును కార్పొరేషన్ చైర్మన్‌గా నియమిస్తే తన సేవలకు గుర్తింపు ఇచ్చే వారు అవుతారు.

## కోటి సంతకాలతో ప్రభుత్వం మెడలు వంచుతాం

చాపాడు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:



రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వం మెడలు వంచుతామని మైదుకూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం చాపాడు మండలంలోని మొర్రాయిపల్లె గ్రామంలో రచ్చబండ,కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వం మెడలు వంచుతామన్నారు. వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల సేకరణ ఉద్యమం కూటమి ప్రభుత్వం పాతరకు కారణం కాబోతోందని ఆయన మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ద్వారా వైద్య విద్యను కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు దూరం చేయబోతోందని ప్రజలకు వివరించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో చాపాడు ఎంపీపీ లక్షుమయ్య యాదవ్,ఉప ఎంపీపీలు బాల నరసింహారెడ్డి,శుభకర్ణమ్మ, సర్పంచ్ వై.యస్.రెడ్డి,మాజీ సర్పంచ్ రామాంజనేయులు రెడ్డి, చాపాడు మండల కన్వీనర్ చాపాటి రాజశేఖర్ రెడ్డి,వై.యస్.ఆర్.సిపి నాయకులు గుర్రంపాటి లక్ష్మిరెడ్డి, చంద్ర మహేశ్వర రెడ్డి, ఎ.సుబ్బరామిరెడ్డి, పి.వెంకటరామిరెడ్డి, రామచంద్రారెడ్డి, లోమడ జయరామిరెడ్డి, సి.వి.సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి,మాజీ ఎంపీటీసీ మహేష్ యాదవ్, బద్రిపల్లె ఓబులరెడ్డి,వై.యస్.ఆర్.సిపి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గూడూరు మహమ్మద్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సమ్మె తాత్కాలిక వాయిదా

మదనపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మున్సిపల్ కార్మికుల సమస్యలపై నవంబర్ 3 నుండి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ సమ్మె చేపట్టనున్నట్లు సమ్మె నోటీసును అక్టోబర్ 10న అందజేయడం జరిగిందని జిల్లా కో కన్వీనర్ శ్రీనివాసులు తెలిపారు.సమ్మె సన్నాహకంలో భాగంగా అక్టోబర్ 13 నుండి దశల వారి ఆందోళనల కార్యక్రమాల వివరాలను అందించామన్నారు. అందులో 27న మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ కార్యాలయాల ముట్టడి, 29, 30 తేదీలలో వడ్డేశ్వరం నందలి సిడిఎంఎ కార్యాలయం ఎదుట దీక్షలను చేపట్టనున్నట్లు తెలియజేశామన్నారు. కాగా ఒకవైపు రాష్ట్ర సిడిఎంఎ కార్యాలయం తరలింపు, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం తుఫాను ప్రకటించడం మూలంగా పై ఇబ్బందులను దృష్ట్యా ప్రజారోగ్యంలో కీలకమైన పారిశుద్ధ సేవలు అనివార్యం కనుక 29 30 తేదీలలో జరపాల్సినటువంటి దీక్షలను, నవంబర్ 3 నుండి చేపట్టదలచిన సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేయుచున్నామని తిరిగి మున్సిపల్ సమ్మె తేదీ నోటీసు ప్రస్తుత ఈ పరిస్థితి చక్కబడ్డాక త్వరలో తెలియజేస్తామని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా కో కన్వీనర్ నేలపాటి శ్రీనివాసులు తెలిపారు.

## అధికారులపై చర్యలు తీసుకోవాలి ఫిర్యాదు

మదనపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త



సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

పట్టణంలోని బాహుదా కాలువ, బాపన కాలువ, కురువంక కాలువలతో పాటు పలు నీటి కాలువలపై అక్రమ నిర్మాణాలు చేపట్టడం పట్ల బహుజన యువసేన ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కాలువలను ఆక్రమించి నిర్మిస్తున్న ఈ చట్టవిరుద్ధ కట్టడాల వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ అక్రమ కట్టడాలపై గతంలో పలుమార్లు ఇరిగేషన్, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. అదేవిధంగా ఆర్అండ్‌బి ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న ఆర్అండ్‌బి స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని, దీని కారణంగా రోడ్లు ఇరుకుగా మారి, పట్టణంలో భారీ ట్రాఫిక్ సమస్యలు, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. కాలువలు, రోడ్ల ఆక్రమణలకు కారణమైన అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్‌ను కోరారు, ఈ కార్యక్రమంలో బహుజన్ యువసేన నాయకులు జిలాని భాష, హరికృష్ణ, శశి కుమార్, ఆది, వినయ్, నజీర్ భాష, లోకేష్, సాయి కిరణ్,సుబ్రహ్మణ్యం , బ్రహ్మ, మనీష్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మునిగిన వ్యవసాయ పంటలు



**మైదుకూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**
మండలంలో మొంథా తుఫాన్ ప్రభావం వల్ల మంగళవారం ఏకతాటిగా కురిసిన వర్షంతో మిట్టమాను పల్లి, శెట్టి వారి పల్లి, యల్లంపల్లి చెరువులు నిండి మూడు చెరువుల అలుగునీరు ఏకం కావడంతో గడ్డం వారి పల్లి వ్యవసాయ రైతుల భూములలో పంటలు మునగడంతో పాటు బద్వేల్ రోడ్డు రహదారి లోకి వర్షం నీరు రావడంతో పక్కన వంకలో పారుతున్న వాటికి తోడు కావడంతో ఉధృతంగా ప్రవహించిన కాలువ విషయం తెలుసుకున్న అధికారులు పోలీసులు చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులు, పిల్లలు పెద్దలను అటు రాకుండా అర్బన్ సిఐ కె. రమణారెడ్డి ఆధ్వర్యంలో అక్కడ పోలీసులను ఏర్పాటు చేయడం జరిగింది.

**తుఫాను ప్రభావంతో మినుము పంట మునక,**
పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని గోపి రెడ్డి పల్లె వ్యవసాయం పొలంలో మినుము పంట నీట మునిగింది. మైదుకూరు మండలంలో నూతనంగా ఏర్పడిన రహదారులు రైతులకు శాపంగా మారాయి. గతంలో వ్యవసాయ పొలాల నుండి అధిక వర్షపు నీరు కాలువల ద్వారా పారడంతో పంటలకు ఎలాంటి నష్టం జరగకుండా ఉండేది. నూతన రహదారులు ఏర్పడడంతో ఎక్కడికక్కడ చిన్నచిన్న కాలవులను పూడ్చడంతో పెద్ద ఎత్తున రైతులు నష్టపోవడం జరిగింది.

## పెరిగిన నీటి మట్టం.. పరవళ్లు తొక్కుతున్న పెన్నానది



**సిద్ధవటం అక్టోబర్ 29 ప్రభాతవార్త**
మొంథా తుఫాన్ ప్రభావంతో మండల కేంద్రమైన సిద్ధవటంలోని పెన్నానదిలో నీటి మట్టం పెరగడంతో బుధవారం పరవళ్లు తొక్కుతోంది. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరద నీరు పెన్నానదిలోకి భారీగా వచ్చి చేరడంతో పెన్నానదిపై నిర్మించిన లో లెవెల్ కాజ్వే పై వరద నీరు ఉప్పొంగి ఉధృతంగా ప్రవహిస్తుంది. పెన్నానది లెవల్ కాజ్వే పై వరద నీటి కారణంగా కాజ్వే దెబ్బతింది. కాజ్వే పైకి వెళితే ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున ఎవరూ వెళ్లకుండా సిద్ధవటం ఎస్ఐ మహమ్మద్ రఫీ పెన్నానది రహదారికి ఇరు వైపులా మట్టి తోలించి కంపతో కంచె వేయించారు. పెన్నానదిలో లెవల్ కాజ్వే పైకి ఎవరూ వెళ్లకూడదని హెచ్చరించారు. నదీ పరివాహ ప్రాంతాల ప్రజలు రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.

## సమాజం కోసం విద్యార్థులు భాగస్వామ్యం కావాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మలేరియా అధికారి

**లక్కిరెడ్డిపల్లి; అక్టోబర్ 29, ప్రభాత వార్త**
విద్యార్థులు సమాజం కోసం భాగస్వామ్యం కావాలని మలేరియా సభ్యుని విటి ఆఫీసర్ జయరామయ్య పేర్కొన్నారు బుధవారం మండలంలోని జాంద్ర పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దోమకాటు ద్వారా వ్యాప్తి చెంది వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైలేరియా డెంగీ చికెన్ గున్యా మెదడువాపు వంటి జ్వరాలు అవకాశాలు ఉన్నాయన్నారు. వీటి నియంత్రణకు దోమతెరలు చుట్టు పరిసరాలు పరిశుభ్రం ఉంచుకోవాలన్నారు అంతే కాకుండా ఫ్రైడే డ్రైడే గా మార్చుకొని ప్రతి ఇంటిలోనే బాతులు నిల్వ ఉన్న నీరును తొలగించి తొట్లను ఆరబెట్టాలన్నారు మురికి నీరు ఉంటే వాటిలో లార్వా చేరి దోమ రూపంలో బయటకు వస్తుందన్నారు వీటి నివారించాలంటే ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలన్నారు అంతే కాకుండా మలేరియా వ్యాప్తి చెందినప్పుడు తీవ్ర జ్వరం చలి తలనొప్పి నీరసం వాంతులు, వికారం కనుగొడ్లు లాగటం శరీరంపై దద్దులు రక్తకణాలు సంఖ్య తగ్గిపోవడం కీళ్ల నొప్పులు వంటి లక్షణాలు ఉంటాయన్నారు ఈ లక్షణాలు ఉన్నవారు దగ్గరలోని ఆస్పత్రికి వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలి అన్నారు వర్షాకాలంలో వేడి నీళ్లు కాచుకొని చల్లార్చి తాగాలన్నారు. ఇళ్లల్లో వంట పాత్రలపై మూతలు పెట్టాలన్నారు. ప్రతిరోజు సాయంత్రం ఇంటిలో పచ్చివే బాబుకు పగ వేసుకోవాలన్నారు దీనివల్ల దోమలు నివారించవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రవీంద్ర హెల్త్ సూపర్వైజర్ సరస్వతి అమ్మ చంద్రశేఖర్ యాదవ్ ఎమ్మెల్యే హెచ్ పి డి ప్రియదర్శిని ఆరోగ్య కార్యకర్త విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక కేసులో నిందితుడికి 14 రోజుల రిమాండ్

**పీలేరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త:**
కె.వి.పల్లి మండలం బసన్నగారిపల్లికి చెందిన నరేంద్రకుమార్ అలియాస్ నాని (22) మైనర్ బాలికపై కేసు నమోదు కాగా, స్థానిక ప్రజల్లో తీవ్ర కలకలం రేగింది. ఎస్ఐ చిన్న రెడ్డప్ప ఆధ్వర్యంలో పోలీసుల విచారణలో నరేంద్రకుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. బుధవారం పీలేరు జడ్జి ముందు హాజరు చేసి, 14 రోజుల న్యాయ రిమాండ్ పొందారు. విచారణలో కేసుతో సంబంధం ఉన్న మరో నిందితురాలు వైద్యురాలు మాధవీ రెడ్డిపై కూడా చర్యలు త్వరగా చర్యలు తీసుకోనున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సంఘటనకు గ్రామంలో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. అన్నమయ్య జిల్లా ఎస్పీ మరియు డిఎస్పీల ఆధ్వర్యంలో పోలీసులు శాఖ దర్యాప్తు వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు.

## వైసీపీ నుంచి టిడిపిలోకి చేరిక

**లక్కిరెడ్డిపల్లి; అక్టోబర్ 29, ప్రభాత వార్త**
దప్పేపల్లి సర్పంచ్ కేశవయ్య పాలెం గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ బీద గాని గంగయ్య వారు అనుచరులు సుమారు 50 కుటుంబాలు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో బుధవారం వైసీపీ నుంచి టిడిపిలో చేరారు ఈ సందర్భంగా దప్పేపల్లి సర్పంచ్ ఆయన అనుచరులు వైసీపీ పార్టీలో కొన్నేళ్లుగా ఉండి చంద్రబాబు నాయుడు పరిపాలన మెచ్చి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ఎంతో బాగున్నాయని లక్కిరెడ్డిపల్లి మండలం నుంచి దాదాపు 50 కుటుంబాలు మంత్రి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు అందరికీ టిడిపి కండువా కప్పి పార్టీలోకి మంత్రి ఆహ్వానించారు టిడిపి పరిపాలన అంటే తమకు ఎంతో ఇష్టమని బడుగు బలహీన వర్గాల వారికి ఎంతో మంచి జరుగుతుందని అధ్యక్షత మేము వైసీపీలో చేరామని సర్పంచ్ కేశవయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్ కోనపేట సర్పంచ్ లక్ష్మీనారాయణ, నాగిరెడ్డి యాదవ్, గంగయ్య, రజాక్, తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో మొంథా తుఫాన్ ఎఫెక్ట్..

వరి, మినుము పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**సిద్దవటం అక్టోబర్ 29 ప్రభాతవార్త**
మొంథా తుఫాన్ కారణంగా పడిపోయిన వరి, మినుము పంటలను ఊటుకూరు వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ డాక్టర్ కే. సునీల్ కుమార్, డాక్టర్ మాధురి, డాక్టర్ యాస్మిన్, కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ అంకయ్య కుమార్, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణ ప్రియ లు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని టక్కోలు, ఖాజీపల్లి, దేగనవాండ్లపల్లి, లింగంపల్లి, కడపాయపల్లె గ్రామాలలో రైతులు సాగు చేసిన వరి పంట పొలంలో పడిపోయిన వరి కంకుల నుంచి గింజలు మొలకెత్తకుండా 50 గ్రాములు కల్లు ఉప్పు ఒక లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేయాలని రైతులకు సూచించారు. పాలు పోసుకునే దశలో ఉన్న వరి పైరులో నల్ల గింజ, పొట్ట కుళ్ళు, మాని పండు తెగుళ్లు రాకుండా ఉండటానికి ప్రోఫినోకోనజల్ 400 గ్రాములు ఒక ఎకరాకు పిచికారి చేయాలన్నారు. మినుము పంటలో నిల్వ ఉన్న నీరును తీసేసి లద్దె పురుగు, ఆకుమచ్చ తెగుళ్ళ నివారణకు పోరా ట్రానిజల్ ప్రోల్ 60 మిల్లీ లీటర్లు హైక్స క్రోనోజోల్ 40 మిల్లి లీటర్లు, 13:0:45, 1000 గ్రాములు మందును ఒక ఎకరాకు పిచికారి చేయాలన్నారు. భూమిలో తేమ అధికంగా ఉన్నప్పుడు బ్రాండ్ల ద్వారా పిచికారి చేసుకొని పురుగులను, తెగుళ్లను నివారించుకోవాలని వారు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమేష్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రభాకర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్లో ఆధార్ కేంద్రం ప్రారంభం



**నిమ్మనపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త**
మండల, గ్రామ ప్రజల సౌలభ్యం కోసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల సౌలభ్యం కోసం బుధవారం ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇదివరలో ఆధార్ కేంద్రం లేకపోవడం వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మండల అధికారులు ఆధార్ కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధార్ కేంద్రం లేక, ఆధార్ సేవలు (కొత్త ఆధార్, అప్‌డేట్స్) కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లవలసి వస్తుండడంతో, ముఖ్యంగా వృద్ధులు, కూలీలు ఎంతో సమయాన్ని, డబ్బును వృధా చేసుకుంటున్నారని తెలిపారు. గ్రామ ప్రజల దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. ఇక నుంచి, అన్ని ఆధార్ సేవలు ఇక్కడే అందుబాటులో ఉంటాయి. ఈ కేంద్రాన్ని మన ప్రజలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల సమస్యలు పరిష్కరించడమే మా ప్రధాన లక్ష్యం."ఈ ఆధార్ కేంద్రం ఏర్పాటుతో స్కూల్ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ డిప్యూటీ ఎంపీడీవో బాలరాజు, ఎంఈఓ లు నవరత్న, నాగరాజాలు పాల్గొన్నారు.

## రైతు విభాగ కార్యదర్శినీ కలిసిన మునిసిపల్ చైర్మన్





**బద్వేలు అర్బన్ ,అక్టోబర్ 29, ప్రభాతవార్త**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా రైతు విభాగ కార్యదర్శిగా నియమితులైన పంగ చెన్న కృష్ణారెడ్డినీ బుధవారం మునిసిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి నీ కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లా రైతు విభాగ కార్యదర్శి పంగ చెన్న కృష్ణారెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తాననీ, రైతుల సమస్యలు ఏవైనా ఎదురైతే వాటిని వెంటనే గమనించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఈ బాధ్యతను ఇవ్వడంలో ప్రధాన కారణమైన పార్టీ జిల్లా అధ్యక్షుడు పోచంరెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డిలతో పాటు కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ స్టేట్ఎక్సుక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి మరియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు, మాజీ స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మున్సిపల్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి కేశవరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పుత్తాశ్రీరాములు తదితరులు ఉన్నారు.

## ఎక్స్‌ప్రెస్ కన్నా.. పల్లె వెలుగే మిన్నా...

**పీలేరు అక్టోబర్ 29 ప్రభాతవార్త:**
ఈ ఎక్స్‌ప్రెస్ బస్సు కన్నా పల్లె వెలుగు బస్సే మిన్న అంటూ ప్రయాణికులు కితాబు ఇచ్చారు. బుధవారం మధ్యాహ్నం 12:50 గంటలకు తిరుపతి ఆర్టీసీ బస్టాండు నుంచి మదనపల్లి 1 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బయలుదేరింది. బస్సులో వేగం తగ్గిపోవడంతో భాకరాపేట ఘాట్ రోడ్డు లోని ప్రతి మెట్టలోనూ ఆది ఎక్కలేక మొరాయించసాగింది. తిరుపతి నుంచి ఈ బస్సు తర్వాత బయలుదేరిన 7 బస్సు సర్వీసులు ఘాట్ రోడ్డులో ఈ ఎక్స్‌ప్రెస్ బస్సును తొలగించుకుని ముందుకు వెళ్లాయి. మిట్ట వచ్చిన ప్రతిసారీ బస్సు వెనక్కు వెళ్లకుండా కండక్టర్ తో పాటు మరో ప్రయాణికుడు క్రిందికి దిగుతూ దాని వెనక చక్రం క్రింద బండరాతిని అడ్డంగా పెట్టుకు రావడంతో అతి కష్టం మీద బస్సు ఘాట్ ఎక్కి ముందుకు నడుస్తుండడంతో అందులోని ప్రయాణికులు తమ అసహనాన్ని వ్యక్తం చేశారు. ఘాట్ రోడ్డులో ఇలాంటి బస్సులు నడుపుతూ ప్రయాణీకుల ప్రాణాలతో చెలగాటమాడడం తగదని అన్నారు. దురదృష్టవశాత్తు బస్సు వెనక్కు దొర్లి ఏ లోయల్లో దూసుకు పోతే ప్రయాణీకుల ప్రాణాలకు భరోసా ఎక్కడుంటుందని వారు ప్రశ్నించారు. తిరుపతిలో మధ్యాహ్నం 12:50 కి బయలుదేరిన బస్సు భాకరాపేటకు 2:57 గంటలకు చేరుకుంది. సాయంత్రం 4:15 గంటలకు మదనపల్లి చేరాల్సిన ఈ బస్సు సర్వీసు సాయంత్రం 4 గంటలకు పీలేరు ఆర్టీసీ బస్టాండు వరకు మాత్రమే చేరింది. ఇలా వేగం లేని బస్సులతో ప్రయాణికుల విలువైన సమయాన్ని వృధా చేయడం సబబు కాదని ప్రయాణికులు చెప్పుకొచ్చారు. ఈ విషయంలో ఆర్టీసీ అధికారులు స్పందించి ఘాట్రోడ్ సర్వీసులకు మంచి బస్సులను పంపాలని ప్రయాణికులు సూచించారు.

రాళ్లు అడ్డుపడతున్న ప్రయాణికుడికి సాయపడుతున్న కండక్టర్



# జలకళను సంతరించుకున్న పెద్ద చెరువు

6 సంవత్సరాల తర్వాత పెద్ద చెరువుకు నీరు... రైతులలో వెల్లివిరిసిన ఆనందం





**బద్వేలు,అక్టోబర్ 29, ప్రభాతవార్త :**
మొంథా తుఫాన్‌తో బద్వేలు పెద్ద చెరువుకు నీరు చేరుతున్నది. మొన్నటి వరకు బ్రహ్మంసాగర్‌కు పెద్ద చెరువుకు నీరు వచ్చిన నేపథ్యంలో వర్షం కూడా తోడవడంతో పెద్ద చెరువు నీటితో కళకళలాడుతోంది. చుట్టు పక్కల ఉన్న చెరువులన్ని నిండిపోవడంతో పెద్ద చెరువులోకి నీరు వస్తున్నాయి. మొంథా తుఫాన్‌తో పెద్ద చెరువుకు నీరు చేరడంతో రెండు, మూడు రోజులలో అలుగు పారే పరిస్థితి ఏర్పడుతోంది. 6 సంవత్సరాలుగా పెద్ద చెరువుకు చుక్క నీరు లేని పరిస్థితులలో ఈ తుఫాన్ కారణంగా చెరువు నిండిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సంవత్సరాలుగా చెరువుల కింద ఉన్న వేల ఎకరాలు సాగునీరు లేక చెరువుకు నీరు వచ్చిన నేపథ్యంలో ఇక నుంచి పంటలు సాగుచేసే అవకాశం ఉంటుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద చెరువు అలుగు పారితే రెండుకార్లు వరి పండించుకోవడమేకాకుండా జొన్న, సజ్జ, రాగులు వేసుకునే అవకాశం ఉంటుందని సంవత్సరంపాటు నీటి కష్టాలు ఉండవని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చాలా రోజుల తర్వాత పెద్ద చెరువు నీటితో కలకలలాడుతుండడంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చెరువు అలుగు పారితే ప్రజలుదీనిని చూసేందుకు వస్తుంటారు కావున అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## అధిక వర్షాలతో నీట మునిగిన పంట పొలాలు- రైతన్నకు కన్నీరు

**రాజుపాలెం, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**
మండల వ్యాప్తంగా మొంథా తుఫానుతో ఎడతెరిపి లేకుండా కురిసిన అధిక వర్షంతో పంట పొలాలన్నీ నీట మునిగి సాగుచేసిన పంటలు అన్ని దెబ్బతిని రైతన్న కంట కన్నీరు తెప్పిస్తున్నవి. ఈ ఏడాది అధిక వర్షాలతో వ్యవసాయం కుంటుబడి రైతన్నకు వ్యయ ప్రయాసలు రెట్టింపైనవి. పంటలు సాగు చేసినవన్నీ దెబ్బతిని ఒకటికి రెండుసార్లు విత్తనాలు విత్తుకోవాల్సి వచ్చింది. ఖరీఫ్ లో సాగైన పంటలు పత్తి, కంది, వరి అధిక వర్షాలకు దెబ్బతినగా చీడపీడల అధికమై కలుపుతో ఇబ్బంది పడుతున్నవి. రబీ సాగులో మినుము పంట విత్తనం వేసినప్పటి నుండి బాల అరిష్టాలు ఎదుర్కొంటూ లోతట్టు పొలాలన్నీ మొలక దశలోనే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పంటలు నాశనం కాగా చాలామంది రైతులు రెండవ దఫా సాగుచేసుకొనగా ఆ పంట అంతా ఈ తుఫాన్ తో మునక గురైనది. కలుపు విపరీతంగా పడడంతో పంటను కాపాడుకొనుటకు రైతన్నకు వ్యయ ప్రయాసలు అధికమోతున్నది. కుందూ నది ఉప్పొంగి ఉధృతంగా ప్రవహిస్తున్నది. నదిలో 30 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. వెల్లాలా, టంగుటూరు పాత వంతెనలపై నీరు ప్రవహిస్తున్నది. మండల పరిధిలోని కుందూ నది పరివాహ ప్రాంతాల్లో పంట పొలాలు దెబ్బతింటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది మోతాదుకు మించి అధికంగా కురుస్తున్న వర్షాలతో వ్యవసాయం కుంటుబడి రైతన్నకు కన్నీరు మిగిలిస్తున్నది.



## జాయింట్ సెక్రటరీనీ కలిసిన డిసీసి బ్యాంక్ చైర్మన్

**బద్వేలు అర్బన్, అక్టోబర్ 29, ప్రభాత వార్త**



కేంద్ర హోంశాఖ, సహకార శాఖ మంత్రి అమిత్‌షా జాయింట్ సెక్రటరీ సిద్ధార్థ్ జైన్ ఐఏఎస్ అధికారి కడప డీసీసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పూల బోకె అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మంచూరు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన పలు ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి వాటి గురించి చర్చించారు.

## అన్నమాచార్య ఫార్మసి కళాశాలలో క్యాంపస్ ఎంపికలు



**రాజంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త**
అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో బుధవారం పూల్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. హైదరాబాద్ కు చెందిన దివిస్ లేబరేటరీ సంస్థ సూపర్వైజర్ ఉద్యోగ అర్హతకు నియమకాలు నిర్వహించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి స్వర్ణ తెలిపారు.ఈ నియామకాలు కంపెనీ హెచ్ఆర్ బృందం కే. ప్రతాప్, డి శ్రీహరి అన్నమాచార్య ఫార్మసీ కళాశాలకు విచ్చేసి 60 మంది దరఖాస్తు చేసుకున్న విద్యార్థులను రాత పరీక్ష, మౌఖిక పరీక్ష ద్వారా చివరి దశలో ఐదు మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల నియామక అధికారి యు.నరసింహులు, డాక్టర్ డి. వాసవి దేవి, ఏ. సుస్మిత ,వై ప్రదీప్ కుమార్, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత



ప్రజల నుంచి సమస్యలు వింటున్న బీటెక్ రవి

**పులివెందుల, అక్టోబర్ 29, ప్రభాత వార్త :**
ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ లక్ష్యం అని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి అన్నారు.స్థానిక టీడీపీ కార్యాలయంలో మారెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి గురువారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.నియోజక వర్గం నుండి ప్రజలు భారీగా తరలి వచ్చి వారి సమస్యలను విన్నవించుకున్నారు. ప్రజా దర్బార్ కి వచ్చిన ప్రతి ఒక్కరినీ బీటెక్ రవి ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను ఓపికగా విన్నారు. ప్రజలు ఎదుర్కొం టున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని, వాటి తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అర్జీలన్నింటినీ స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి, త్వరితగతిన పరిష్కారం లభించేలా చూస్తానని వారికి భరోసా కల్పించారు.ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కుందూ నదిలో 30వేల క్యూసెక్కుల ప్రవాహం

**దువ్వూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**



నంద్యాల కోవెలకుంట్ల, తదితర ప్రాంతాల్లో మొంథా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు పడటంతో కుందూ నదిలో రాజోలి వద్ద 30 వేలకు పైగా క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం 26,811 క్యూసెక్కుల ప్రవాహం ఉండగా సాయంత్రానికి 30 వేలకు పెరిగినట్లు పేర్కొన్నారు. అలాగే చాగలమర్రి, ఆళ్లగడ్డ తదితర ప్రాంతాలలో వర్షాలు కురవడంతో వక్కిలేరు వాగు ఉధృతంగా ప్రవహించింది. ఈ వాగు నీరు ఇడమడక వద్ద కుందూ నదిలో కలుస్తుంది. దీంతో కుందు నదిలో సుమారు 35 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నట్లు భావిస్తున్నారు. ముందు జాగ్రత్తగా కేసీ కాలువలకు పూర్తిగా నీటిమట్టాన్ని తగ్గించారు. లోతట్టు ప్రాంతాలకు ఇప్పటికైతే ప్రమాదం లేదని అధికారులు భావిస్తున్నారు.

## శ్రీహరికోటకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు

**బద్వేలు అర్బన్ ,అక్టోబర్ 29, ప్రభాతవార్త**
నవంబర్ 2వ తేదీ ఆదివారం సాయంత్రం శ్రీహరికోట అంతరిక్ష కేంద్రాన్ని నుంచి సాటిలైట్ లాంచింగ్ అవుతున్న నేపథ్యంలో దానిని చూసేందుకు బద్వేలు డిపో నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు డిపో మేనేజర్ నిరంజన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విజ్ఞాన విహారయాత్రను ఆయా పాఠశాలల్లో కళాశాలల వారితో పాటు తదితరులు సద్వినియోగం చేసుకొని విద్యార్థులలో విజ్ఞానాన్ని పెంపొందింప చేయాలని ఆయన కోరారు. ఆయా పాఠశాలల వారు గాని, కళాశాలలు వారు గాని కోరినట్లయితే వారి విద్యాలయం నుంచి బస్సులు పంపనున్నట్లు తెలిపారు. అలాగే ఇందులో బాగంగా సూళ్లూరుపేట చెంగాలమ్మ అమ్మవారి గుడి సందర్శన కూడా అవకాశం కల్పించబడుతుందన్నారు. ఎక్స్‌ప్రెస్ బస్ చార్జి బద్వేల్ నుంచి 800 , పోరుమామిళ్ల నుంచి 1000 రూపాయలుగా నిర్ణయించినట్లు ఆయన తెలిపారు .వివరాలకు 9959225779, 7337492816, 8008161906 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## జంట హత్యల కేసులో నిందితుడు అరెస్ట్



**జమ్మలమడుగు, అక్టోబరు 29, ప్రభాతవార్త:**
జమ్మలమడుగు పట్టణ పరిధిలోని మోరగుడి వెళ్లే రహదారిలో ఈనెల 26వ తేదీ ఇటుకల బట్టిలో ఇద్దరు వృద్ధులను అతి దారుణంగా చంపిన జంట హత్యల కేసులో నిందితున్ని బుధవారం అరెస్టు చేసినట్లుకడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ పేర్కొన్నారు. జమ్మలమడుగు అర్బన్ పోలీసు స్టేషన్‌లో డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆన్‌లైన్ జూదానికి బానిసైన మృతుడు నాగప్ప, పెద్దక్కల చిన్న కుమారుడు వెంకటేష్ పలుమార్లు తనకు రూ.30 లక్షలు అప్పులు ఉన్నాయని అందుకు డబ్బులు ఇవ్వాలంటూ వేధించేవాడని మృతులు నాగప్ప, పెద్దక్కలు నిందితుడికి డబ్బులు ఇవ్వమని చెప్పడంతో కోపానికి గురై పక్కా ప్రణాళికతో రాత్రివేళ నిద్రిస్తున్న సమయంలో వారిపై అనుం రాడ్డుతో దాడి చేసి హతమార్చినట్లు తెలిపారు. సాక్షాలు దొరకకుండా ఇంటి ఆవరణలో బీరువా పగలగొట్టి సామాన్లు చెల్లా చెదురుగా వేసి కారం పొడి చల్లినట్లు తెలిపారు. అయినా కూడా జమ్మలమడుగు డీఎస్పీ ఆధ్వర్యంలో అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రామకృష్ణ పోలీసు సిబ్బందితో చాకచక్యంగా నిందితుడిని పట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ మేకు నిందితున్ని రిమాండ్‌కు తరలించి కోర్టులో హాజరుపరుస్తామన్నారు. 4 రోజుల్లో జంట హత్యల కేసును చేదించడంలో చాకచక్యంగా విధులు నిర్వహించిన జమ్మలమడుగు డీఎస్పీ, అర్బన్ సీఐ, పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించి వారికి రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ నరేష్‌బాబు, ఎస్సై రామకృష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్‌ను కలిసిన శ్రీశైలం చైర్మన్ రమేష్ నాయుడు

**రాజంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త**
రాజంపేటలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాజంపేట హెచ్ ఎస్ భావనను శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీశైలం మల్లికార్జున స్వామివారి వస్త్రము, ప్రసాదము అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట ప్రాంత విషయాల పైన, కొత్త జిల్లాలు ఏర్పాటుకు సంబంధించి సమాచారం పై ప్రస్తావించారు. స్థానిక సమస్యల పైన కొద్దిసేపు చర్చించడం జరిగింది. సబ్ కలెక్టర్ ను శ్రీశైల దేవస్థానం స్వామివారి అమ్మవార్ల దర్శనానికి రమ్మని రమేష్ నాయుడు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, ఉద్దండం సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# పంట నష్టంపై అంచనా

**దువ్వూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**
మొంథా తుఫాన్ వల్ల 18 గంటల్లో దువ్వూరు మండలంలో 66.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు మండల వ్యవసాయ అధికారి అమర్ నాథ్ రెడ్డి తెలిపారు. ఈ వర్షం వల్ల దువ్వూరు మండలంలో సుమారు 75 ఎకరాల్లో వరి, 625 ఎకరాల్లో మొక్కజొన్న పంట దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. మినుము, వేరుశనగ పంటలు దెబ్బతిన్నాయని అయితే 90 రోజులు దాటిన తర్వాతనే పంట నష్ట పరిహారానికి అర్హత ఉంటుందన్నారు. అందువల్ల ఈ రెండు పంటలకు పంట నష్టం పై సర్వే చేయలేదన్నారు. ఎవరికైనా వరి, ఇతర పంటలు ఏవైనా నష్టం వాటిలినట్లు తెలిస్తే వ్యవసాయ సహాయకులకు సమాచారం అందివ్వాలని అన్నారు. అలాగే వర్షం తగ్గిన తర్వాత వివిధ పంటలపై సస్యరక్షణ చర్యలు చేపడితే ప్రయోజనం ఉంటుందని పేర్కొన్నారు.